

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

బుధవారం 21-01-2026 పేజీలు : 19


# సాంస్కృతిక వైభవానికి వేదిక విశాఖ






- జనవరి 24 నుంచి తొమ్మిది రోజుల విశాఖ ఉత్సవ్
- ఎర్పాట్లపై రాష్ట్ర మంత్రుల ఉమ్మడి సమీక్ష
- భారీ స్థాయిలో ఏర్పాట్లకు అధికారులకు దిశానిర్దేశం
- భద్రత,ట్రాఫిక్ ప్లానింగ్ పై సీపీ వివరణ
- విశాఖ ను పారిశుద్ధ్యం ప్రాధన్యత పై నగరం సుందరికర్ణం పై ప్రెజెంటేషన్ ఇచ్చిన జీవీఎంసీ కమిషనర్

2వ పేజీలో

# బ్యాలెట్ బాక్సులు మాయం.!

3వ పేజీలో



- పాత పెన్షనర్ల సొసైటీ భవనంలో చొరబడిన దొంగలు
- పాత బ్యాలెట్ బాక్స్ లు చోరీ..?
- స్థానిక వీఆర్వో ద్వారక క్రైం పోలీసులకు ఫిర్యాదు




# ఏప్రిల్ 20న అప్పన్న చందనోత్సవం

- ఏర్పాట్ల పై సమీక్షించిన జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి
- భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు




6వ పేజీలో

- పెండింగ్ చలాన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు
- రోడ్డుమీద బలవంతపు చలాన్ వసూళ్లకు నో
- వాహనాల తాళాలు లాక్కోవద్దని పోలీసులకు ఆదేశం
- చట్టపరంగా మాత్రమే బకాయిల వసూలు చేయాలని వెల్లడి
- లేనిపక్షంలో కోర్టు నుండి నోటీసులు జారీ చేయాలి
- వాహనదారులు ను ఇబ్బంది పెట్టవద్దు పోలీసులకు కోర్టు స్పష్టమైన ఆదేశాలు..!

# వాహనదారులకు ఊరట!!

2వ పేజీలో



# పట్టణ అధ్యయన కమిటీ తో కమిషనర్ భేటీ

- జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శనీయమని పేర్కొన్న అధ్యయన బృందం



6వ పేజీలో

# సాంస్కృతిక వైభవానికి వేదికగా విశాఖ



(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని, పర్యాటక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటే లక్ష్యంతో జనవరి 24 నుంచి ఫిబ్రవరి 01వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు ఉమ్మడి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో ఉత్సవ నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలపై విస్తృతంగా చర్చించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షకు రాష్ట్ర మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి,కందుల దుర్గేశ్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి హాజరయ్యారు. విశాఖ ఉత్సవ్?ను రాష్ట్ర స్థాయి పండుగగా తీర్చిదిద్దాలని, పర్యాటకులకు చిరస్థాయిగా గుర్తుండిపోయే అనుభూతిని అందించేలా ప్రణాళికలు అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. పర్యాటకానికి విశాఖ ఉత్సవ్ కీలకంవిశాఖ ఉత్సవ్ ద్వారా రాష్ట్ర కళలు,సంప్రదాయాలు, స్థానిక సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయాలని మంత్రులు పేర్కొన్నారు. ఉత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, సంగీత కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు, హస్తకళల ప్రదర్శన, ఆహారోత్సవాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక కళాకారులకు ప్రత్యేక వేదిక కల్పించాలని, యువత భాగస్వామ్యం ఉండేలా కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు. మూడు జిల్లాల సమన్వయంతో ఏర్పాట్లుఈ సమీక్షలో విశాఖ ఎంపీ శ్రీ భరత్, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, దినేష్ కుమార్, విజయ కృష్ణన్ పాల్గొని, మూడు జిల్లాల అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, సందర్శకులకు మార్గదర్శక ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టినగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఉత్సవాల సందర్భంగా చేపట్టే భద్రతా చర్యలను మంత్రులకు వివరించారు. భారీగా తరలివచ్చే ప్రజల భద్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, అదనపు పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపులతో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగేనగర సౌందర్యం పారిశుద్ధ్యానికి ప్రాధాన్యంజీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఉత్సవ ప్రాంతాల సుందరీకరణ, పారిశుద్ధ్య ఏర్పాట్లపై వివరించారు. వేదికల ఏర్పాటు, లైటింగ్, తాగునీటి సౌకర్యాలు, పార్కింగ్ ఏర్పాట్లు ప్రజలకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. విశాఖ ప్రతిష్ఠను చాటే ఉత్సవంగా నిర్వహణసమీక్షలో టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం డైరెక్టర్ ఆమ్రపాలి, మూడు



జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణ, కొణతాల రామకృష్ణతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విశాఖ ఉత్సవ్‌ను నగర గౌరవాన్ని, రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే మహోత్సవంగా నిర్వహించాలని మంత్రులు స్పష్టం చేశారు.




# వాహనదారులకు ఊరట !!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ట్రాఫిక్ పోలీసులు పెండింగ్ చలాన్ల వసూలు కోసం వాహనదారులను ఇబ్బంది పెడుతున్న పోలీసులకు తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. రహదారులపై తనిఖీలు చేసే సమయంలో పెండింగ్ చలాన్లు ఉన్నాయని వాహనదారులను బలవంతపెట్టవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. చలాన్లు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ వాహనాల కీలను లాక్కోవడం లేదా వాహనాలను అక్కడే ఆపేసి ట్రాఫిక్ నిరోధించడం వంటి చర్యలు చేపట్టకూడదని కోర్టు ఆదేశించింది. పోలీసుల విధులు కేవలం నిబంధనలను పర్యవేక్షించడమేనని, చలాన్ల వసూలు కోసం వాహనదారులను వేధించడం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఈ పరిస్థితి అటు తెలంగాణలో మాత్రమే కాదు ఇటు ఆంధ్రప్రదేశ్ లో కూడా కొనసాగుతుంది. పెండింగ్ చలాన్ల వసూలు విషయంలో వాహనదారులకురెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుపై ఇప్పటికే పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు వాహనదారుల పట్ల వ్యవహరిస్తున్న శైలి విమర్శల పాలయ్యింది. ఈ పరిస్థితి తెలంగాణలో హైదరాబాద్లో ఎక్కువగా ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్ లోని విశాఖలో మరింత ఎక్కువగా ఉంది. పోలీసులు వాహనదారులపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పోలీసులు కఠినంగా చర్యలు కొనసాగిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్, రెడ్ సిగ్నల్ జంపిగ్, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ వాడటం వంటి ఉల్లంఘనలపై పోలీసులు ఎలాంటి రాజీ లేకుండా వ్యవహరిస్తున్నారు. కేసులు నమోదు చేసి, అధిక మొత్తంలో జరిమానాలు విధించడం సాధారణంగా మారింది. అయితే ఈ చర్యలు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు భారంగా మారి ప్రజలలో ఆందోళన కలిగిస్తున్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలు ఈ ఆర్థిక భారం మోయలేక నిరసనలు తెలుపుతున్న దృశ్యాలు తరచుగా కనబడుతున్నాయి. గమ్యస్థానాలకు చేరేందుకు సొంత వాహనాలు వాడే వారి సంఖ్య ఇటీవల కాలంలో ఎక్కువైంది. అయితే ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా డ్రైవింగ్ చేయాల్సి ఉంటుంది. లేదంటా జరిమానా కట్టాల్సిందే. అయితే ఈ జరిమానాలు అనేవి విపరీతంగా విధిస్తున్నారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం కాకుండా ట్రాఫిక్ పోలీసులు ఇష్టానుసారంగా, ఈ జరిమానాలు విధిస్తుండటంతో సామన్య, మధ్య తరగతి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ హైకోర్టువాహనదారులకు ఊరటనిస్తూ కీలక తీర్పును వెలువరించింది. గత కొంతకాలంగా ట్రాఫిక్ పోలీసులు చలాన్ల పేరుతో వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో, న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఏదైనా కారణంతో వాహనాన్ని ఆపినప్పుడు, వాహనదారుడే స్వచ్ఛందంగా తన పెండింగ్ చలాన్లను క్లియర్ చేయడానికి ముందుకు వస్తేనే పోలీసులు ఆ డబ్బును వసూలు చేయవచ్చని న్యాయస్థానం సూచించింది. ఒకవేళ వాహనదారులు ఆ సమయంలో చెల్లించడానికి ఇష్టపడకపోతే, వారిని నిర్బంధించే అధికారం పోలీసులకు లేదని స్పష్టం చేసింది. పెండింగ్ చలాన్లను వసూలు చేయడానికి ఒక పద్ధతి ఉంటుందని, నిబంధనల ప్రకారం కోర్టు నోటీసులు పంపాలని హైకోర్టు ఆదేశించింది. పోలీసు యంత్రాంగం నిబంధనలను అతిక్రమించి రోడ్లపై నేరుగా నగదు వసూలు చేయడం సరికాదని అభిప్రాయపడింది. చట్టపరమైన ప్రక్రియ ద్వారా మాత్రమే పెండింగ్ బకాయిలను రాబట్టాలని సూచించింది. ట్రాఫిక్ పోలీసులు పెండింగ్ చలాన్ల వసూలు కోసం వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారంటూ న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ఆయన తన వాదనలను వినిపిస్తూ, పోలీసులు వాహనాలను అడ్డగించి కీలు లాక్కోవడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, పోలీసుల తీరును తప్పుబడుతూ ఈ కీలక ఆదేశాలను జారీ చేసింది.

## ఈ తీర్పు ఆంధ్రాకు కూడా వర్తించేనా ?..

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పు ఆంధ్ర ప్రదేశ్ కు కూడా వర్తిస్తుందా అని ఇక్కడ వాహనదారులు చర్చించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్లోని కీలక ప్రాంతమైన విశాఖలో పోలీసులు వాహనదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. రోడ్లపై వెళ్తున్న వాహనాలను రోడ్డుకు మధ్యగా నిలబడి ఆ వాహనాలను బలవంతంగా ఆపడం,ట్రాఫిక్ నిబంధనలు పాటించలేదంటూ చలానాలు వేయడం, పెండింగ్ చలానాలు ఉన్నాయంటూ, అక్కడికక్కడే నగదు కట్టాలంటూ వేధించడం జరుగుతోంది. ఈ విధంగా పోలీసులు తీరు పట్ల ప్రజలలో కూడా వ్యతిరేక భావం ఏర్పడింది. తెలంగాణ హైకోర్టు ఈ విషయంపై స్పందించి ఇచ్చిన తీర్పు పట్ల ఆంధ్రప్రదేశ్ లో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ తీర్పు ఇక్కడ కూడా అమలు చేయాలంటూ కోరుతున్నారు. అయితే ఇక్కడ ప్రభుత్వం ఆ తీర్పును కచ్చితంగా అమలు చేస్తుందా లేదా అనే విషయం పై వేచి చూడాల్సి ఉంది.

# అభివృద్ధి పనులకు గంటా హామీ

**భీమిలి, జనవరి 20, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం అమనాం పంచాయితీ పరిధిలో అనుబంధ గ్రామాల అభివృద్ధి పనుల నిధుల మంజూరుకై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు కంబపు శివ కుమార్ వినతిపత్రం అందజేశారు. భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం మండల పరిధి పంచాయతీ ల ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే గంటా కు వినతి పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే అమనాం గ్రామ సమస్యలు పరిష్కారం కోరుతూ పార్టీ అధ్యక్షులు శివ కుమార్ వినతి పత్రం అందజేయగా గంటా సానుకూలంగా స్పందించారు. అమనాం గ్రామంలో అంబేద్కర్ భవనం నిర్మాణం, నక్కెళ్లపేటలో పాఠశాల భవనం పునర్నిర్మాణం, జీరుపేటలో పంప్ హౌస్ నిర్మాణ పనులతో పాటు నర్సయ్యపేట, నక్కెళ్లపేట,పిట్టపేట గ్రామాల్లో కాలువలు, రహదారుల మరమ్మతులు, నిర్మాణాల ఆవశ్యకతను వివరించారు . కార్యక్రమంలో జడ్పిటిసి గాడు వెంకటప్పుడు,తెదేపా సీనియర్ నాయకులు గాడు తాతినాయుడు, గ్రామ కమిటీ కార్యదర్శి కొయ్య విశ్వనాథరెడ్డి, ఐటీడీపీ సభ్యులు బార కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# యూరాలజీ సమస్యలు - పరిష్కారాలు



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 20, మేజర్‌న్యూస్:** యూరాలజీ సమస్యలు మూత్ర సంబంధిత వ్యవస్థ మూత్రపిండాలు, మూత్రాశయం, మూత్రనాళం పురుష పునరుత్పత్తి వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. ఈ సమస్యలు కేవలం వయస్సు పైబడిన వారిలోనే కాకుండా, జీవనశైలి ఆహారపు అలవాట్ల వల్ల యువతలో కూడా కనిపిస్తున్నాయి.సాధారణ యూరాలజీ సమస్యలు గురించి మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ యూ టీ ఐ మూత్ర విసర్జన సమయంలో మంట, నొప్పి, తరచుగా మూత్రానికి వెళ్లడం.కిడ్నీ స్టోన్స్ మూత్రపిండాల్లో రాళు మూత్రపిండాలు, మూత్రనాళాల్లో రాళ్లు ఏర్పడటం.మూత్రాశయ నియంత్రణ సమస్యలు.మూత్రం ఆపుకోలేకపోవడం ఇన్కాంటినెన్స్, అతి చురుకైన మూత్రాశయం ఓవరక్టివ్ బ్లేడ్డర్ ప్రోస్టేట్ సమస్యలు పురుషులలో వచ్చే విస్తరించిన ప్రోస్టేట్ బి పి హెచ్ ప్రోస్టేట్ క్యాన్సర్.లైంగిక సమస్యలు: అంగస్తంభన సమస్యలు ఈరెక్టిలే డేస్ఫంక్షన్, వంధ్యత్వం. మూత్రంలో రక్తం హేమాటూరియా మూత్రంలో రక్తం కనిపించడం, ఇది తీవ్రమైన సమస్యకు సూచన కావచ్చు.మూత్ర నాళాల క్యాన్సర్లు మూత్రాశయం, మూత్రపిండాలు, ప్రోస్టేట్ క్యాన్సర్లు. సమస్యల నివారణకు చికిత్సతో పాటు కొన్ని ముఖ్యమైనవినీరు ఎక్కువగా త్రాగాలి రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు త్రాగడం వల్ల కిడ్నీ స్టోన్స్ యూ టీ ఐ సమస్యలను చాలా వరకు నివారించవచ్చు. ఉప్పు తగ్గించాలి: ఆహారంలో ఉప్పు ఎక్కువగా ఉంటే కిడ్నీలపై భారం పడుతుంది రాళ్ల ఏర్పడే అవకాశం పెరుగుతుంది.వ్యక్తిగత పరిశుభ్రత ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండటానికి జననేంద్రియాల పరిశుభ్రత చాలా ముఖ్యంవ్యాయామం. బరువు నియంత్రణలో ఉంచుకోవడం వల్ల డయాబెటిస్ వంటి సమస్యలు రావు, తద్వారా మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది.అలవాట్లు ధూమపానం, మద్యం వంటి అలవాట్లు కిడ్నీ ప్రోస్టేట్ క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయి.చాలామంది మూత్ర సంబంధిత సమస్యలను బయటకు చెప్పడానికి సంకోచిస్తుంటారు ముఖ్యంగా లైంగిక సమస్యలు లేదా ఇన్కాంటినెన్స్ కానీ, మూత్రంలో రక్తం పడటం లేదా తీవ్రమైన వెన్నునొప్పి వంటి లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. ముందస్తు నిర్ధారణ ఎర్లీ డైగ్నోసిస్ ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి కూడా బయటపడవచ్చు.కిడ్నీ స్టోన్స్ మూత్రపిండాల్లో రాళ్లు రాకుండా ఉండటానికి తీసుకోవలసిన ఆహార నియమాలు జాగ్రత్తల గురించి కొన్ని ముఖ్యమైన సూచనలు తెలుసుకుందాం. ఇవి ఇప్పటికే రాళ్లు ఉన్నవారికి భవిష్యత్తులో రాకుండా జాగ్రత్త పడేవారికి కూడా ఉపయోగపడతాయి. ఏం తీసుకోవాలి, నీరు అన్నిటికంటే ముఖ్యం రోజుకు కనీసం 10-12 గ్లాసుల నీరు త్రాగాలి. మూత్రం లేత పసుపు రంగులో లేదా రంగు లేకుండా ఉంటే మీరు తగినంత నీరు త్రాగుతున్నారని అర్థం. సిట్రస్ పండ్లు. నిమ్మరసం, నారింజ, బత్తాయి వంటి పండ్లలో ఉండే 'సిట్రేట్' రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తుంది.కాల్షియం సహజంగా తీసుకోవాలి. పాలు, పెరుగు, పనీర్ వంటి పదార్థాలు తీసుకోవాలి. ఆహారంలోని కాల్షియం, ఆక్సలేట్?తో కలిసి రక్తంలోకి చేరకుండానే బయటకు పంపిస్తుంది. కానీ కాల్షియం టాబ్లెట్లు డాక్టర్ సలహా మేరకే వాడాలి. పీచు పదార్థాలు తృణధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ బాగుంటుంది.ఏం తగ్గించాలి, ఉప్పు ఎక్కువగా తింటే మూత్రంలో కాల్షియం పెరిగి రాళ్లు ఏర్పడతాయి. పచ్చళ్లు, చిప్స్, ఫాస్ట్ ఫుడ్ తగ్గించాలి.ఆక్సలేట్ ఎక్కువగా ఉండే ఆహారం: పాలకూర, బీట్?రూట్, గింజలు నట్స్ చాక్లెట్, టీ వంటివి పరిమితంగా తీసుకోవాలి.జంతు ప్రోటీన్: రెడ్ మీట్ మేక మాంసం చికెన్, గుడ్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ పెరుగుతుంది. ఇది రాళ్లకు దారితీస్తుంది. కూల్ డ్రింక్స్. సోడాలు, సాఫ్ట్ డ్రింక్స్?లో ఉండే ఫాస్ఫేట్లు రాళ్లు ఏర్పడే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. ఇతర జీవనశైలి మార్పులు బరువు నియంత్రణ అధిక బరువు కిడ్నీలపై ఒత్తిడి పెంచుతుంది.మందుల వాడకం పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం కిడ్నీలకు హానికరం. ఒక చిన్న చిట్కా మీరు ప్రతిరోజూ ఉదయం ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం కలుపుకుని త్రాగడం అలవాటు చేసుకుంటే, అది కిడ్నీ స్టోన్స్ నివారణకు అద్భుతంగా పనిచేస్తుంది. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి. మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట, తరచుగా మూత్రానికి వెళ్లడం, మూత్రంలో రక్తం, కడుపు లేదా వెన్నునొప్పి వంటి లక్షణాలుంటే వెంటనే మీకు అందుబాటులో ఉన్న యూరాలజిస్ట్ ని గాని లేక విశాఖ నగరంలోని లయన్స్ హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్న ప్రముఖ యూరాలజిస్ట్? డాక్టర్ అనురాగ్ జోష్ గారిని సంప్రదించి మీ సమస్య నుండి ఉపశమనం పొందండిని. విశాఖపట్నం, లైన్స్ మేనేజింగ్ ట్రస్టీ, పూర్వ రిజిస్ట్రార్,ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్య వెలగపూడి ఉమా మహేశ్వర రావు తెలిపారు.


# బ్యాలెట్ బాక్స్ లు మాయం..!

**● కేసు నమోదు చేసిన పోలీసులు**

**● గంటల వ్యవధిలో నిందితులను పట్టుకున్న పోలీసులు**

**● బ్యాలెట్ బాక్స్ లు చోరీ..మిస్టరీ పై వీడిన ఉత్కంఠ..**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



విశాఖలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉన్నప్పటికీ దొంగలు తమ చేతికి పని చెబుతూ పోలీసులకు సవాల్ విసిరుతున్నారు. సిపి డాక్టర్ సంఖ్రభత బాగ్చి శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.అయినప్పటికీ దగ్గర లేదు అన్నట్టుగా దొంగలు కూడా వరుస దొంగతనాలు చేస్తూ ఉన్నారు. పగలు,రాత్రి అనే తేడా లేకుండా తమ చోరకళ విద్యను ప్రదర్శిస్తున్నారు. రెక్కీలు నిర్వహించు మరి దొంగతనాలకు పాల్పడుతున్నారు.ఈసారి దొంగలు ఎన్నికల సమయంలో ఉపయోగించే బ్యాలెట్ బాక్సులను ఎత్తుకెళ్లిపోయారు.దీనితో ఒక్కసారిగా అధికారులు అవ్వకయ్యారు.ఈ ఘటన ద్వారకా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సీతమ్మధార,తహసీల్దార్ కార్యాలయం,పాత పెన్షనర్ల సొసైటీ భవనంలో రాత్రిపూట దొంగలు చొరబడి పాత బ్యాలెట్ బాక్స్ లను ఎత్తుకెళ్లారు.ఈనెల 19వ తేదీన రాత్రి సమయంలోఏఆర్ గార్డ్ సెంటినల్ హెడ్ కానిస్టేబుల్ ముని రాజు కాపలా విధి నిర్వహిస్తున్నప్పుడు, తన గస్తీ సమయంలో పాత పెన్షనర్ల సొసైటీ భవనాన్ని తనిఖీ చేయగా, గోడ మెష్?లో ఒక రంధ్రం గమనించారు. మరింతగా పరిశీలించగా, ఆ ప్రాంగణం నుండి సుమారు 7ఏడు బ్యాలెట్ పెట్టెలు (పెద్దవి) కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. వెంటనేతహశీల్దార్?కు తెలియజేశారు. పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు నమోదు చేయమని తహశీల్దార్ ఫిర్యాదుదారురాలికి సూచించారు.గుర్తు తెలియని వ్యక్తులు గోడ మెష్?ను పగలగొట్టి, విలువైన ఏడు బ్యాలెట్ పెట్టెలను (పెద్దవి) దొంగిలించి, దోచుకున్న సొత్తుతో పారిపోయారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం!!సీతమ్మధారలోని పి అండ్ టి కాలనీ సచివాలయంలో వి ఆర్ ఓ గా పనిచేస్తున్న ముక్కి సుందరమ్మ(40) బ్యాలెట్ బాక్సులు చోరీకిసంబంధించి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.దీనితో చోరీ జరిగిన కొన్ని గంటల వ్యవధిలో ముగ్గురు నిందితులను పట్టుకున్నట్లు తెలుస్తోంది..!!నిందితులను రిమాండ్ తరలించినట్లు సమాచారం..

## నగరంలో పెరుగుతున్న చోరీలు..

విశాఖ నగర పరిధి పెరగడం, ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడికి వలస రావడం తో క్రైమ్ రేట్ కూడా పెరుగుతూ వస్తుంది.విశాఖకు వలస వచ్చిన వారిలో చాలామంది ఇతర రాష్ట్రాల వారు కూడా ఉన్నారు.వీరిలో కొందరు నేర ప్రవృత్తి గల వారు కూడా ఉన్నారు. పగలు పనులు చేయడం రాత్రి సమయాలలో రెక్కలు నిర్వహించి దొంగతనాలకు పాల్పడడం చేస్తూ ఉన్నారు.ఇటీవల కాలంలో నగర శివారు ప్రాంతాలలో దొంగల హల్చల్ మరీ ఎక్కువైంది.ఒంటరి వాళ్లను టార్గెట్ చేయడం ఇళ్లల్లోకి చొరబడటం, దారి దోపిడీలు చేయడం, ప్రజలను భయపెట్టి, భయపెట్టి బెదిరించి విలువైన వస్తువులను దోచుకోవడం జరుగుతుంది.ఇటీవల విశాఖలో నమోదైన కొన్ని కేసులనే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఇప్పుడు బ్యాలెట్ బాక్స్ లను దొంగలు చోరీ చేయడం పట్ల పోలీసుల పనితీరుపై ప్రశ్నలు మొదలయ్యాయి.పటిష్ట భద్రత ఉన్నప్పటికీ దొంగలు చేతివాటం చూపించడం చర్చనీయాంశమైంది.ఇప్పటికైనా కీలక ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా పెట్టి దొంగతనాలకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## లక్ష్మీ నగర్ లో అక్రమాలపై టౌన్ ప్లానింగ్ కొరడా

### - చోటా బిల్డర్ కోరాడ కు బుద్ధి చెప్పిన టౌన్ ప్లానింగ్

### - ఇన్నాళ్లకు స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు



**ఆరిలోవ, జనవరి 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలో గల లక్ష్మీ నగర్ ప్రాంతంలో కోరాడ శ్రీధర్ అనే వ్యక్తి బిల్డర్ గా పేరు చెప్పుకుంటూ కొన్నిచోట్ల జీవీఎంసీ ఆదాయానికి గండికొడుతూ భారీ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నాడు. జీవీఎంసీ అధికారులకు ముడుపులు చెల్లించి అక్రమ అంతస్తులకు పాల్పడుతూ ఈయనే కొన్నిచోట్ల కావాలనే రంధ్రాలు పెట్టించి కొన్ని రోజుల తర్వాత మూసి వేసుకుంటాడు. ఒక్కొక్క ఫ్లాట్ 50 లక్షలు పైగా అమ్మకానికి పెడతాడు. మంగళవారం ఆరిలోవ లక్ష్మీ నగర్, 5వ సచివాలయం పరిధిలో అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తు కు టౌన్ ప్లానింగ్ అధికారులు రంధ్రాలు పెట్టి వారి సత్తా చాటారు. ఇదేవిధంగా నిర్మిస్తున్న బిల్డింగులపై కొరడా గుళిపిస్తే అక్రమ నిర్మాణాలు కట్టడానికి చోటా బిల్డర్లు భయపడతారని పలువురు వాపోయారు. కోరాడ శ్రీధర్ అనే చోటా బిల్డర్ కు బాగా బుద్ధి చెప్పారని ఆ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## హైస్కూల్ ను సందర్శించిన కేంద్ర ప్రతినిధి బృందం



**ఆనందపురం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విద్యా విధానాలు పరిశీలనకై కేంద్ర ప్రభుత్వం నియమించిన ఎన్ సి ఇ ఆర్ టి బృందం మంగళవారం పిఎమ్ ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించింది. ఎన్ సి ఇ ఆర్ టి ప్రతినిధి సుకాంత్ కుమార్ మహాపాత్రో , భీమునిపట్నం డైట్ లెక్చరర్ షేక్ అల్లాఉద్దీన్ తో కలసి ప్రార్థనా సమయానికే విచ్చేసి పాఠశాలలో అమలవుతున్న విద్యావిధానాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల అమలు, పి ఎం కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విలువల విద్యపై పిల్లల అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలను పరిశీలించారు. పాఠశాల హెచ్ ఎమ్ కామేశ్వరరావు తోమాట్లాడి పాఠశాల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల విద్యా ప్రణాళిక గురించి తెలుసు కుని ప్రభుత్వం విద్యపట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ ను ప్రశంసించారు.




# పదవ తరగతి పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 20, మేజర్‌న్యూస్:** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమల చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు తో కలిసి పదవతరగతి పబ్లిక్ పరీక్షల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు కొరకు నియమించిన 266 మంది అడాప్షన్ అధికారులతో పాటు గిరిజిన, సాంఘిక సంక్షేమ, బి.సి.సంక్షేమ, కెజిబివి, విద్యాశాఖ అధికారులు, అన్ని మండలాల ఎంఈఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతిగృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌళిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అన్ని వసతిగృహాలలో ఉంటున్న విద్యార్థులు అందరూ పది పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చదివించాలన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు మట్నదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతిగృహలలోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్ధంకావాలని, పరీక్షలు పూర్తయిన పిదపమాత్రమే ఇంటికి పంపించాలన్నారు. బాలికల హాస్టలులోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించకూడదన్నారు. విద్యార్థులకు రక్షిత మంచినీరు, నాణ్యమైన బోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శద్ధ తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతి రోజు చదవటం వ్రాయటం తర్ఫీదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# పెదమదిన లో జనసేన టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ

**– ప్రభుత్వ భూముల్లో అకేషియా మొక్కలు నరికివేతకు సంబంధించిన గ్రామ సభలో రాళ్లు, కర్రలతో కొట్లాట**





**బుచ్చయ్యపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూముల్లో అకేషియా మొక్కల నరికివేతకు సంబంధించి మంగళవారం పెదమదిన లో నిర్వహించిన గ్రామసభ తీవ్ర ఉద్రిక్తతకు, గొడవలుకి దారితీసింది. మొక్కలు నరికివేయాలని జనసేన వర్గీయులు, వద్దని టీడీపీ శ్రేణులు ఘర్షణకు దిగారు. ఇది ఇరు వర్గాలు రాళ్లు, కర్రలతో కొట్టుకునే వరకు వెళ్లగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. డీఎస్పీ శ్రావణి, సీఐ కోటేశ్వరరావు, స్థానిక ఎస్.ఐ ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు పరిస్థితిని చక్కదిద్దుతున్నారు. గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. పెదమదిన రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 81 లో సుమారు 40 ఎకరాల్లో సామాజిక అటవీశాఖ అధికారులు గతంలో అకేషియా మొక్కలు నాటించారు. దీనిపై వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి జమచేసి గ్రామాభివృద్ధి కోసం వినియోగించాలి. పది రోజుల క్రితం గ్రామానికి చెందిన కొందరు పెద్దలు కూలీలతో చెట్లను నరికించి కాటాలకు తరలిస్తుండగా టిడిపికి చెందిన మాజీ సర్పంచ్ వియ్యపు అప్పారావు అధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దారు లక్ష్మి ఆదేశాలతో నాడు పోలీసులు అక్కడకు చేరుకుని చెట్ల నరికివేతను అడ్డుకున్నారు. వేలం నిర్వహించి ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాలని ఫిర్యాదుదారు అప్పారావు కోరారు. ఈ నేపథ్యంలో మంగళవారం అనధికారికంగా గ్రామ పెద్దలందరూ గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ ప్రారంభంలో టిడిపి, జనసేన వర్గీయుల మధ్య చెట్ల నరికివేత పై వాగ్యుద్ధం పెరిగింది. ఇది ఘర్షణకు దారితీసింది. టిడిపి, జనసేన వర్గీయులు పరస్పరం ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో భౌతిక దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో చిరంజీవి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామసభ కు వచ్చిన ప్రజలు, పోలీసులు సైతం భయభ్రాంతులకు గురయి పరుగులు తీశారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి మరి దాక్కున్నారు. రెండు వర్గాల నేతలు పరస్పరం ఫిర్యాదు చేసుకునేందుకు పోలీస్ స్టేషన్కు వెళ్లారు.

# అసంపూర్తిగానే ప్రభుత్వ భవనాల నిర్మాణం



**దేవరాపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్:** పాలకులు మారుతున్నా వాలాబు పంచాయతీలోని గిరిజన గ్రామాల సమస్యలు మాత్రం తీరడం లేదు. నిధుల మంజూరులో జాప్యం, అధికారుల నిర్లక్ష్యం వెరసి అంగన్ వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలు ఏళ్ల తరబడి అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. నిధులు రాక.. పనులు సాగక! గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మధ్య వాలాబు, పాత వాలాబు గ్రామాల్లో రూ. 5 లక్షల చొప్పున రెండు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి సగం పూర్తి చేసినా, ప్రభుత్వం నుండి బిల్లులు రాకపోవడంతో నిర్మాణాన్ని అర్థాంతరంగా నిలిపివేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ నిర్మాణాలను పట్టించుకోకపోవడంతో భవనాలు నేడు పిచ్చిమొక్కలకు నిలయంగా మారాయి. ప్రస్తుతం ఒక్కో కేంద్రానికి నెలకు రూ. 1,500 చొప్పున అద్దె చెల్లిస్తూ ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఇరుకైన గదుల్లో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. పునాదులకే పరిమితమైన పంచాయతీ భవనం అదేవిధంగా రూ. 10 లక్షల వ్యయంతో మంజూరైన పంచాయతీ కార్యాలయ భవన పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కేవలం పునాదుల దశలోనే ఈ నిర్మాణం ఆగిపోయింది. సొంత భవనం లేకపోవడంతో పంచాయతీ కార్యకలాపాలన్నీ కమ్యూనిటీ హాల్?లోనే సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్ నిధులు విడుదల చేసి అసంపూర్తిగా ఉన్న భవనాలన్నింటినీ పూర్తి చేయాలని గిరిజనులు, చిన్నారుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి

**– అప్రమత్తతే మీ రక్షణ – సైబర్ నేర రహిత జిల్లాగా అనకాపల్లిని తీర్చిదిద్దడంలో సహకరించాలి – జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్:** సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్త పంథాల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోరారు. ఈ మధ్య కాలంలో చోటుచేసుకున్న వివిధ సైబర్ మోసాలను ఉదహరిస్తూ, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను, ఇటీవల జరుగుతున్న ప్రధాన సైబర్ మోసాలను ఆయన మంగళవారం ఒక ప్రకటనలో వివరించారు.? సీబీఐ, ఈడీ లేదా పోలీస్ అధికారులమని ఫోన్ చేసి, మీ పేరు మీద అక్రమ పార్శిల్ వచ్చిందని భయపెట్టి గంటల తరబడి వీడియో కాల్? ద్వారా నిర్బంధించి డబ్బులు వసూలు చేయడం వంటి డిజిటల్ అరెస్టు, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి లక్షలాది రూపాయలు దోచుకోవడం వంటి పెట్టుబడి మోసాలు, తక్షణమే రుణాలు ఇస్తామని చెప్పి, ఫోన్ డేటాను తస్కరించి, వేధింపులకు గురిచేయడం వంటి లోన్ యాప్స్ కాల్స్ ఉన్నాయన్నారు. బ్యాంకు ఖాతా నిలిచిపోతుందని భయపెట్టి, అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయించి అకౌంట్లు ఖాళీ చేయడం వంటి కేవైసీ అప్?డేట్ ఉ లింక్స్ పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ”ప్రభుత్వ సంస్థలు లేదా బ్యాంకులు ఎప్పుడూ వీడియో కాల్స్ చేసి మిమ్మల్ని డబ్బులు అడగవు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయకండి.” అని ప్రజలకు ఎస్పీ తుహిన్ సిన్హా సూచనలు చేశారు.ఓటీపీ షేర్ చేయవద్దని, మీ బ్యాంక్ వివరాలు కానీ, ఓటీపీలు కానీ ఎవరికీ చెప్పకండి అని, అత్యాసకు, ఆశకు లోనుకాకండని, సోషల్ మీడియాలో వచ్చే అనవసరపు ప్రకటనలు, పార్ట్–టైమ్ ఉద్యోగాల ఆఫర్లను నమ్మకండి అని కోరారు. అపరిచిత కాల్స్ పట్ల జాగ్రత్తలు వహించాలని, వీడియో



కాల్స్ మాట్లాడేటప్పుడు ముఖం చూపించకుండా బ్లాక్ మెయిల్ చేసే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండండి అని అన్నారు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా మొదటి గంట (గోల్డెన్ అవర్) లోనే స్పందించాలని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్?కు కాల్ చేయాలని, సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి. ప్రజలందరూ సైబర్ భద్రతా నియమాలను పాటిస్తూ, సైబర్ నేర రహిత జిల్లాగా అనకాపల్లిని తీర్చిదిద్దడంలో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.




## నెల్లిమర్లలో రైతు బజార్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**నెల్లిమర్ల, జనవరి 20, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల పట్టణంలో రైతు బజార్ ఏర్పాటు కోసం మార్కెటింగ్ విభాగం అధికారులు మంగళవారం స్థల పరిశీలన చేశారు. మార్కెటింగ్ ఏడీ రవికిరణ్, ఆరచవతీతీచ సతీష్, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు తదితరులు స్థల పరిశీలన చేశారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఇస్కాన్ టెంపుల్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. అనంతరం గతంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్వహించిన ప్రాంగణాన్ని పరిశీలించారు. రైతు బజార్ ఏర్పాటుకు ఏ స్థలం అనుకూలంగా ఉంటుందో దాన్ని ఖాయం చేయనున్నారు. రైతు బజారు ఏర్పాటైతే నెల్లిమర్ల నగరపంచాయతీతో పాటు చుట్టుపక్కల గ్రామస్తుల అవసరాలు తీరనున్నాయి.

## క్యాటిల్ షేడ్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలి

**- ఎంపీడీవో ఎస్.రామకృష్ణ**



**బాడంగి,జనవరి 20,మేజర్ న్యూస్ :** మండలంలోని పూడి వలస గ్రామ పంచాయతీలో జరుగుతున్న క్యాటిల్ షేడ్స్ నిర్మాణాలను ఎంపీడీవో ఎస్.రామకృష్ణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని, పనులు పూర్తైన వెంటనే బిల్లులు జెనరేట్ చేయాలని టీఏఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మండలంలో మొత్తం 52 క్యాటిల్ షేడ్స్ మంజూరైనట్లు తెలిపారు. ఇందులో ఇప్పటికే 13 క్యాటిల్ షేడ్స్ పూర్తిగా నిర్మాణం పూర్తి కాగా, 11 షెడ్లు రూఫ్ లెవల్ వరకు చేరాయని, మరో 5 షెడ్లు బేస్‌మెంట్ లెవల్ దశలో ఉన్నాయని వివరించారు. మిగిలిన క్యాటిల్ షేడ్స్ ఈ వారంలోనే పూర్తి చేయాలని రైతులను కోరారు. అదేవిధంగా ఇంకా ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు వెటర్నరీ డిపార్ట్‌మెంట్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ పథకాన్ని ప్రతి అర్హత కలిగిన కుటుంబం వినియోగించుకోవాలని, ఇప్పటికే శాంక్షన్ పొందినప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని వారు వెంటనే పనులు మొదలు పెట్టాలని హెచ్చరించారు. లేనిచో, ఆ శాంక్షన్లను ఇతర అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ షెడ్లు వలన పశుపోషణ అభివృద్ధి చెందడంతో పాటు రైతులకు మరింత ఆర్థిక స్థిరత్వం కలుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

## విజయ వంతంగా పశు వైద్య శిబిరం



**తెర్లాం జనవరి 20 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అరస బలగ పూనువలస గ్రామాల్లో మంగళవారం జరిగిన పశు వైద్య శిబిరం విజయ వంతంగా నిర్వహిం చారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ జె.నరేంద్ర డాక్టర్ ఇ.అరుణ అధ్వర్యంలో జరిగిన శిబిరంలో 310 పశువులకు సాధారణ చికిత్సలు 54 పాడి పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు 10 పశువులకు కృత్రిమ గర్భధారణ 21 పశువులకు చూడి తనిఖీలు పెద్ద పశువులకు దూడలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. అలాగే కోళ్లకు టీకాలు వేయగా మొత్తం 165 మంది పాడి రైతులు సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో వారితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్లు కొరవంజి సాయిరాం రావిపల్లి రమణ మూర్తి పెద్దలు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వైద్య సేవలు అందేవిదంగా చూడాలి : జిల్లాకలెక్టర్



**గుర్ల, జనవరి 20 మేజర్ న్యూస్ :** వచ్చిన రోగులకు సకాలంలో వైద్య సేవలు అందే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. మంగళ వారం గుర్లప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న రోగులతో మాట్లాడి, వైద్యులు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిని, పరిసరాలను, రికార్డులను,రోగులకు అందజేస్తున్న మందులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఈ అధికారులతో మాట్లాడుతూ రోగులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా మెరుగైన వైద్య సేవలను అందించాలని మెడికల్ అధికారికి సూచించారు.అలాగే ఐవిఆర్ఎస్ సర్వేపై దృష్టి సారించాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీఓ రవికుమార్ వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

# క్రీడా రత్నానికి ఎమ్మెల్యే అభినందనల వెల్లువ



**పూసపాటిరేగ, జనవరి 20, మేజర్ న్యూస్ :** మారుమూల గ్రామమైన కొల్లాయి వలస లటిక్స్ పోటీలలో రెండు గోల్డ్ మెడలను సాధించిన వసంతను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఘనంగా సత్కరించారు. ఇటీవల చీరాలలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రీడా పోటీలలో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగుపందంలో వసంత పాల్గొని తన అద్భుత ప్రదర్శనను నిర్వహించి రెండు గోల్డ్ మెడలను వసంత సాధించింది. స్పోర్ట్స్ స్క్రిప్ట లేక ఇబ్బందులు పడిన వసంతను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గుర్తించి క్రీడా పోటీల్లో జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా గోల్డ్ మెడల్లో సాధించాలని ఎమ్మెల్యే మాధవి వసంతకు ప్రోత్సాహాన్ని అందించారు.

అదే అద్భుత ప్రదర్శనతో ప్రతి ప్రసాదించిన యువ కెరటం వసంత రెండు గోల్డ్ మెడల్లో సాధించడంతో ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని మర్యాదపూర్వకంగా కలిసి తాను సాధించిన విజయాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు యువ కెరటం వసంత వివరించారు. ఇదే స్ఫూర్తితో జాతీయస్థాయి అథ్లెటిక్స్‌గా ఎదగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి వసంతకు మార్గ నిర్దేశం చేశారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**- ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు**



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** అధికారులు ప్రజా ప్రతినిధులను సమన్వయ పరుస్తూ పనులు చేపట్టాలని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. అధికారులు గ్రామాల్లో స్థానిక సర్పంచులకు కనీసం గౌరవం సముచితస్థానం ఇవ్వడం లేదని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామాలలో పాడి రైతులకు సబ్సిడీపై పంపిణీ చేసిన పశుదాణా ఏఏగ్రామాలలో ఎంతమంది పాడి రైతులకు పంపిణీ చేశారో రైతుల వివరాల కోరగా తగు సమాచారం లేకపోవడంతో పలువురు సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న ఇద్దరు పశు వైద్యులు ఇన్చార్జిలు కావడంతో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం లేదని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. వింద్య వాసి గ్రామంలో రీ సర్వే సక్రమంగా చేపట్టలేదని గతంలో ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోలేదని తాసిల్దార్ హరి కిరణ్, వింధ్యవాసి సర్పంచ్ రంభ శేఖర్ మధ్యవాగ్వివాదం చోటుచేసుకుంది. రబి సాగులో చేపడుతున్న పంటనును ఫిబ్రవరి 15వ తేదీ లోపు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని ఏవో తెలిపారు.

మండల పరిధిలో కోమటిపల్లి (ఎస్సీ కాలనీ) కే కృష్ణాపురం, చెరుకు బిల్లి,మినీ అంగన్వాడి కేంద్రాలను అప్ గ్రేడ్ చేయడం జరిగిందని ఐసిడిఎస్ పిఓ రాజేశ్వరి తెలిపారు. కోమటిపల్లి రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి 48.5 కోట్లు మంజూరయ్యాయని ఆర్ అండ్ బి జె ఈ అజయ్ భార్గవ్ తెలిపారు. పెదమానాపురంఫ్లైఓవర్ పనులు అసంపూర్తిగానిలిచిపోయాయని జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి తెలియజేయగా త్వరలో చెపట్టడం జరుగుతుందని జేఈ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పి వి వి గోపాలరాజు వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తి రెడ్డి రమేష్, ఎంపీడీవో కిషోర్ కుమార్, పలువురు అధికారులు అధికారులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## బాల్య వివాహా రహిత కార్యక్రమంపై జాతీయ ప్రచార కార్యక్రమం

**బొబ్బిలి, జనవరి 20: మేజర్ న్యూస్ :** బాల్యవివాహారహిత ఆంధ్రప్రదేశ్ 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిహెచ్ బొడ్డవలస యూపీ స్కూల్లో నిర్వహించారు.ఈ మేరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జాగాన విజయలక్ష్మి మాట్లాడుతూ సఖి యువ గ్రూపు పిల్లలకు బాల్య వివాహాల వలన కలుగు నష్టాలు గురించి, చట్టాల గురించి, గుడ్ టచ్,బాడ్ టచ్ గురించి. 181. 100. 112 గురించి చెప్పటమైనది. అనంతరం పిల్లలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్కూల్ లేడీ టీచర్స్. అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



# బీసీల అణచివేతకు వైసిపి కుట్ర...

**- కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి**



**నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** బీసీలను అణచివేసేందుకు వైఎసచవతీతీచర్సిపి పార్టీ చేస్తున్న, హత్య రాజకీయాలను తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి నీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సరైన బుద్ధి చెప్పినప్పటికీ వారి హత్యా రాజకీయాలు నిర్వహణ తీరులో మార్పు రావడం లేదని కృష్ణంనాయుడు అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ పండగ వాతావరణం లో భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ ఇంటిళ్లపాలిది ఆనందోత్సవాలతో జరుపుకున్నారని,ఎన్డీఏ కూటమి పరిపాలనలో అన్ని వర్గాల వారు సంతోషంగా పండుగ చేసుకోవడం చూసి ఓర్వలేని కసితో కక్షతో, రాష్ట్రంలో గల బీసీలను ఒక పద్ధతి ప్రకారం వారి రాజకీయ సామాజిక ,ఆర్థికంగా వారిని అణగదొక్కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మలైన బీసీలను అవమానపరిచి వారిని అణగదొక్కి వారి యొక్క జీవితాలతో ఆడుకొనుటకు వైసిపి అధికారంలో ఉన్నప్పుడు, అదే విధంగా అధికారం లేనప్పటికీ కూడా హత్య రాజకీయాల్ని ప్రోత్సహిస్తూ వస్తుంది ,అందుకు పండగ సందర్భంగా తుని నియోజకవర్గంలో కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామం లో బీసీ నేతైనటువంటి లాలం బంగారయ్యను అతి కిరాతకంగా వైసీపీ మూకలు హత్య చేయడం చాలా దురదృష్టకరం ,వైసిపి పాలనలో కూడా ఒక నందం సుబ్బయ్య ,అమర్నాథ్ గౌడ్ ,పలనాడులో జల్లయ్య యాదవ్ ,తోట చంద్రయ్య పుంగనూరులో రామచంద్ర యాదవ్ ,అదేవిధంగా మహిళలని కూడా చూడకుండా ప్రకాశం జిల్లాలో పద్మ అనే మహిళ వైసీపీలో చేరను అన్నందుకు అతినీచమగా కిరాతకంగా సభ్యసమాజం తలవంచుకునే విధంగా ఆమెను వివస్త్రను చేసి నడివీధిలో తిప్పడం జరిగింది ,అంతేకాకుండా వారి ఐదేళ్ల పాలనలో బీసీ నాయకులైన సబ్బంహరి, పల్లా శ్రీనివాసరావు ,అయ్యన్నపాత్రుడు వంటి నాయకులను భయభ్రాంతులను చేయుటకు అన్యాయంగా అక్రమంగా వారి ఇళ్లను కూలదొల్చి సబ్బం హరి మరణానికి పరోక్షంగా వారు కారకలయ్యారు ,ఇంకను బీసీ నాయకులైన కింజరాపుఅచ్చం నాయుడిని ,కొల్లు రవీంద్ర వంటి నాయకులు పై తప్పుడు కేసులు పెట్టి హింసించారు మహిళలని చూడకుండా బీసీ మహిళలైన గౌతు శిరీష ,పంచుమర్తి అనురాధ ఆదిరెడ్డి భవానీలను సోషల్ మీడియాలో ఈ సభ్య సమాజం తలలు వంచుకునే విధంగా సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు అంటే వైసీపీ ప్రభుత్వం పాలనలో లో బి సి మహిళలకు, నాయకులకు బలహీనవర్గాల, టిడిపి సానుభూతిపరులను వారి ఐదేళ్ల పాలనలో ఎన్ సి ఆర్ బి నివేదిక ప్రకారం సుమారు 188 మందిని పొట్టన పెట్టుకున్నారు, అదే కాకుండా బీసీలను అణగదొక్కేందుకు బీసీ సబ్ ప్లాన్ పక్కదోవ పట్టించి 75 వేల 760 కోట్ల రూపాయలు దారిమళ్లించి వారి ప్రయోజనాలను దెబ్బతీశారు,అంతేకాకుండా ఎనిమిది వేల ఎకరాలు అసైన్డ్ భూములను బీసీలు వద్ద తీసుకొని వారి జీవితాల పైన దెబ్బ తీశారు పై విషయాలన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పై విషయాలు గమనించిన ,వైసిపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల మనుగడకు ఏ విధంగా అనగదొక్కుటకు కుట్ర చేస్తుందన్న విషయాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# ఒకరు పని చేస్తే... మరొకరికి పేమెంట్ ఎలా చేశారు....

**- ఉపాధి హామీ సిబ్బందిని నిలదీసిన బాధితుడు చిన్నారెడ్డి - కలెక్టర్ కు ఫిర్యాదు తో దిగివచ్చిన ఉపాధిహామీ సిబ్బంది**



సంతబొమ్మాలి, జనవరి 20,మేజర్ న్యూస్: ఒకరు చేసిన పని చేస్తే మరొకరి అకౌంట్లో పేమెంట్ ఎలా వేశారని డుమ ఏపీడి పి.శైలజ ఎదుట ఉపాధి హామీ సిబ్బందిని బాధితుడు సుగ్గు చిన్నారెడ్డి మంగళవారం నిలదీశారు. మండలం ఆకాశలక్కవరం గ్రామంలో 2017- 18 సంవత్సరంలో వర్క్ ఐడి 70064 సంబంధించి వేసిన గ్రావెల్ రోడ్డు పెండింగ్ బిల్లు తనకు చెల్లించకుండా వెశిడర్ ద్వారా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరపటి.అప్పలరాజు అకౌంట్ కు గత ఏడాది ఆగస్టు నెలలో జమ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పేమెంట్ విషయమై గత నాలుగు నెలలుగా మండల ఉపాధి హామీ ఎపిఓ పంగ నరసింహమూర్తిని అడుగుగా పట్టించుకోకుండా కుంటి సాకులు చెబుతున్నారని అన్నారు. నా పెండింగ్ పేమెంట్ ఇతరులకు ఆకౌంటుకు జమ చేసిన ఏపీఓ నరసింహమూర్తి, ఇతర సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఈనెల 12వ తేదీన స్పందనలో ఫిర్యాదు చేసినట్లు బాధితులు చిన్నారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో డుమ అధికారులు స్పందించారు. మంగళవారం టెక్కలి డుమ ఏపీడి పి.శైలజ గ్రావెల్ రోడ్డును పరిశీలించారు. నేను చేసిన గ్రావెల్ రోడ్డు పనికి సంబంధించి పెండింగ్ బిల్లులు వేరొక ఆకౌంటుకు గత ఏడాది ఆగస్టు నెలలో జమ చేసిన ఇంతవరకు డబ్బులు ఎందుకు చెల్లించలేదని ఏపిడిని బాధ్యతలు చెన్నారెడ్డి ప్రశ్నించారు. ఈ పనికి సంబంధించి క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేశారని, సోషల్ ఆడిట్ కూడా అయిందని ఏపీడి దృష్టికి ఫోటోలు ఆధారాలతో బాధితుడు చిన్నారెడ్డి చూపించారు. అక్కడే ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు కలుగజేసుకొని ఇక్కడ రోడ్డుపనే జరగలేదని అందుకే నా అకౌంట్ కు వేసిన డబ్బులు ఇవ్వలేదని ఏపీడి శైలజకు సమాధానం ఇచ్చారు. అన్ని ఆధారాలు ఉంటే నీవు ఇక్కడ పని జరగలేదని ఎలా చెప్తున్నావ్ అంటూ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు పై ఏపీడి శైలజ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ బ్యాంక్ అకౌంట్ కు పడిన డబ్బులు మొత్తం బాధితుడు సుగ్గు చిన్నారెడ్డి కు చెల్లించాలని ఏపీడి ఆదేశించారు. వెంటనే ఫోన్ పే ద్వారా చిన్నారెడ్డికి పెండింగ్ అమౌంట్ ను వెశిడర్ అయినా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు చెల్లించారు. గత ఏడాది ఆగస్టు నెలలోనే వెండర్ అకౌంట్లకు పెండింగ్ బిల్లులు మొత్తాన్ని జమ చేశారని ఏపీడి శైలజ అన్నారు. మండలంలో ఉన్న అందరికీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని మరోసారి ఇలాంటి సమస్య వస్తే చర్యలు తప్పవని ఏపీవో నరసింహమూర్తిని అన్నారు. ఈమెతోపాటు ఈసీ గట్టి రాము, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ ఉన్నారు.

# పేరుకుపోయిన చెత్త తొలగింపు...





సూర్య ఎఫెక్ట్

**నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీలో చెత్త సేకరణ జరగక వీధుల్లో పెరిగిపోయిన వ్యర్థ పదార్థాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న అంశాన్ని మంగళవారం సూర్య దినపత్రికలో "పారిశుధ్యం పడుకుంది" అనే శీర్షికన ప్రచురించిన కథనానికి మేజర్ పంచాయతీ ఇన్చార్జ్ ఈ.వో పల్లి ద్రాక్షాయిని స్పందించారు. చెత్త నిల్వలు పేరుకుపోయిన వీధులలో చెత్త నిలువలను మంగళవారం ఉదయం, సాయంత్రం సమయాలలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిచే తొలగించే ఏర్పాటు చేయించారు. గత కొద్దిరోజులుగా గ్రామపంచాయతీలో చెత్త సేకరణలో జరుగుతున్న ఆలస్యంపై ఆమె మాట్లాడుతూ సిబ్బంది సరిగా విధులకు సరిగా హాజరు కాకపోవడం వల్ల సమస్య ఉత్పన్నమవుతుందని, గ్రామపంచాయతీ కార్మికులు కొద్దిమంది మాత్రమే విధులకు హాజరవ్వడం వల్ల అన్ని వీధుల్లో చెత్త సేకరణ సజావుగా సాగడం లేదన్నారు. పారిశుధ్యంలో నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యము లేదని, పట్టణంలో పారిశుద్ధ్యనికి ప్రాధాన్విస్తున్నామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని ఆమె తెలియజేశారు.




# నేడు నందిగాం లో మంత్రి పర్యటన



నందిగాం, జనవరి 20, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈరోజు విస్తృతంగా పర్యటిస్తారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పినకాన అజయ్కుమార్ పేర్కొన్నారు. మంత్రి పర్యటన వివరాలు మధ్యాహ్నం 2.30 గంటలకు నందిగాం మండలం నందిగాం పంచాయతీ శివాలయం వీధి జజ రహదారి ప్రారంభం. మధ్యాహ్నం 3.00 గంటలకు నందిగాం పంచాయతీ ాజ కాలనీ జజ రహదారి ప్రారంభం. మధ్యాహ్నం 3.30 గంటలకు నందిగాం పంచాయతీ స్వామిపేట లో జజ రహదారులు ప్రారంభం. సాయంత్రం 4.00 గంటలకు కృష్ణారాయపురం రహదారి శంకుస్థాపన కార్యక్రమం. కావున నందిగాం మండల అధికార్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నారు.

# అరసవిల్లి రథసప్తమికి రూ.2 కోట్లు మంజూరు

**- మంత్రి నారాయణను కలిసిన ఎమ్మెల్యే గొండు శంకర్ - మున్సిపాలిటీ అభివృద్ధి, ఎన్నికలపై కీలక చర్చ - డివిజన్ల సంఖ్య 60కి పెరిగే అవకాశం**



**శ్రీకాకుళం, జనవరి 20, మేజర్‌న్యూస్:** నగర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే గొండు శంకర్ సోమవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణతో భేటీ అయ్యారు. అమరావతిలో జరిగిన ఈ మర్యాదపూర్వక సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులు, రాబోయే మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవిల్లి సూర్యనారాయణ స్వామివారి సన్నిధిలో అంగరంగ వైభవంగా జరగనున్న రథసప్తమి వేడుకలకు విచ్చేయాల్సిందిగా మంత్రి నారాయణను ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. రథసప్తమిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు మంత్రి తక్షణమే రూ. 2 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గర పురోభివృద్ధిపై దృష్టి శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్?లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ఇరువురు నేతలు చర్చించారు. ముఖ్యంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా, నగర పరిధిలోని డివిజన్ల సంఖ్యను 60కి పెంచే అవకాశం ఉందని ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధికి, రథసప్తమి నిధుల మంజూరుకు సహకరించిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులకు ఎమ్మెల్యే గొండు శంకర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




## పాచిపెంట మండలంలో నేడు ప్రత్యేక గ్రీవెన్స్



**పాచిపెంట, జనవరి 20, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి నేతృత్వంలో పాచిపెంట మండల కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీఓ బి.జె.పాత్రో పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పాచిపెంట ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 02.00 గంటల నుంచి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, సమస్యలను తెలుసుకుంటారని అన్నారు. కావున అన్ని శాఖలకు చెందిన అధికారులు పూర్తి సమాచారంతో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## మక్కువ మెయిన్ రోడ్డు నిర్మాణానికి మంత్రి దిశా నిర్దేశం

- రెండు కోట్ల 60 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్డు నిర్మాణ పనులు - భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోకుండా రోడ్డు వెడల్పు చేపట్టాలి
- మంజూరైనదిలతో పనులు సకాలంలో పూర్తి చేయాలి - రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారులకు రోడ్డు నిర్మాణపై సూచనలు



**మక్కువ, జనవరి 20 (మేజర్ న్యూస్) :** దీర్ఘకాలికంగా అపస్మృతంగా ఉన్న సాలూరు నియోజకవర్గంలో పరిధిలో గల మక్కువ మెయిన్ రోడ్ నిర్మాణానికి రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం నాడు మంత్రి గుమ్మడి సంధ్యారాణి క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, రోడ్డు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పాటు మక్కువ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెండు కోట్ల 65 లక్ష రూపాయలు చేపట్టనున్న మక్కువ మెయిన్ రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. మంజూరైన నిధులతో మజ్జి గౌరమ్మ గుడి నుండి సువర్ణముఖి నది వంతెన వరకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని ఆమె ఆదేశించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఫటిష్టమైన నాణ్యత ప్రమాణాలు పాటించడమే కాకుండా , భావితరాలకు ఉపయోగపడే విధంగా సరైన వెడల్పు తో రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు.మురుగునీరు వెళ్లేందుకు కాల్వ నిర్మాణ కల్పించాలని మక్కువ తాహసిల్దార్ కె భరత్ కుమార్ తో పాటు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలతో దిశా నిర్దేశం చేశారు. సూచించిన మేరకు భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సరైన డిజైన్ తయారు చేయాలని, పారదర్శకంగా నిర్మాణ పనులు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మక్కువ తెలుగుదేశం నాయకులు దాసరి కేశవరావు కూడా ఉన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

- అర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు - పారదర్శకంగా సమస్యల పరిష్కారం జరగాలి
- పీజీఆర్ఎస్‌కు 42 వినతులు - పరిశుభ్రమైన గ్రామమే.. ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది
- బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలకాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి





**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలనే లక్ష్యంతో 'ప్రత్యేక గ్రీవెన్స్' (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాలకొండ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'ప్రత్యేక గ్రీవెన్స్' కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి స్వయంగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకోగా, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, పాలకొండ ఇంచార్జి సబ్ కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి భాగస్వామ్యం అయ్యారు. 42 మంది అర్జీదారులు తమ సమస్యలను కలెక్టరుకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు చేరువగా ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకంగా సమస్యల పరిష్కారం జరగాలని అన్నారు. నాణ్యమైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రీవెన్స్‌లో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశించిన కాలపరిమితిలోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల తీవ్రతను బట్టి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. పరిశుభ్రమైన గ్రామమే.. ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదని, అందుకే ప్రతీ గ్రామం చెత్తా-చెదారం లేని గ్రామంగా రూపుదిద్దుకోవాలని అన్నారు. ప్రతి ఇంట్లో తడి చెత్త మరియు పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని అన్నారు.

పంచాయతీ వాహనాలు క్రమం తప్పకుండా ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించాలని చెప్పారు. సేకరించిన చెత్తను ఊరి చివర ఉన్న సెగ్రిగేషన్ షెడ్లకు తరలించి, అక్కడ ఎరువుగా మార్చే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. తద్వారా గ్రామాలకు ఆదాయం సమకూరుతుందని చెప్పారు. అలాగే రోడ్లకు ఇరువైపులా బంతి, చామంతి వంటి పూలమొక్కలను వేయడం ద్వారా, గ్రామాలు అందంగా ఉండటమే కాకుండా, పంచాయతీకి ఆదాయం లభిస్తుందని గుర్తుచేశారు. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలని, దానిని ఖచ్చితంగా ఉపయోగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలకాలని పేర్కొన్నారు. రద్దీ ప్రదేశాలు లేదా పేద వర్గాలు నివసించే చోట సామూహిక మరుగుదొడ్లను నిర్మించి, వాటిని శుభ్రంగా ఉంచాలని అన్నారు. బహిరంగ మల విసర్జన వల్ల కలిగే అనారోగ్యాలు (డయేరియా, కలరా వంటివి) గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండ తహసీల్దార్ రాధ కృష్ణ మూర్తి, ఎంపీడీఓ విజయ రంగారావు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రయాణంలో రహదారి భద్రతలు పాటించండి



**సీతంపేట జనవరి 20మేజర్ న్యూస్ :** వాహన దారులు తమ ప్రయాణంలో రోడ్డు భద్రతలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ వై అమ్మన్న రావు హితవు పలికారు. మంగళవారం కిట్టాలుపాడు, గోయిది జంక్షన్ల వద్ద వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. హెల్మెట్ ధరించాలని,త్రి బుల్ రైడ్ చేయరాదని, లైసెన్స్ కలిగిఉండాలని ఘాటిరోడ్ ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ నేరాలకు పాల్పడరాదని ఎస్ ఐ అమ్మన్న రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## కొత్తవలసలో పొలంబడి



**సీతానగరం, జనవరి 20 మేజర్ న్యూస్ :** మండలం కొత్తవలస గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.అవినాష్ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు మొక్కజొన్న విత్తన శుద్ధి ఆవశ్యకత గురించి వివరించారు కిలో విత్తనానికి 3గ్రాములు మంకోజెబ్ లేదా థైరం లేదా కాప్టన్ అనే మందుతో విత్తనశుద్ధి చేసుకున్నట్లయితే లేత దశలో తెగుళ్ల బారి నుండి కాపాడుకోవొచ్చు అని అలాగే తొలినాళ్లలో కత్తెర పురుగు గ్రుడ్లు మరియు తొలి దశ లార్వా నివారణకు వేపానూనె లీటర్ నీటికి 5ఎశ్రీ కలిపి పిచకారి చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక బోధన చేయాలి



**సీతంపేట జనవరి 20మేజర్ న్యూస్ :** దారి మల్లి జిపిఎస్ పాఠశాలను మంగళవారం ఐటీడీఏ డిప్యూటీ డిఈఓ పి.నాయుడు ఆకస్మికంగా సందర్శించారు. సందర్శన టైం లో రెగ్యులర్ టీచర్ రామచంద్రరావు ఇద్దరు సిఆర్టి లు హాజరులో ఉన్నారు ఈ సందర్భంగా ఒకటవ తరగతి పిల్లలకి అక్షరమాలసార్టు చూపించి అక్షరాలు గుర్తించే విదానము పరిశీలించడమైనది. కొంతమంది పిల్లలు వెనుకబడి ఉన్నారు వారిని ప్రత్యేకించి బోధన చేయవలసిందిగా సూచించడమైనది. నెంబర్స్ చార్టులో 50% పిల్లలు అంకెలు గుర్తిస్తున్నారు. చిన్న చిన్న పదాలు రాయగలుగుతున్నారు. జిఎఫ్ఎల్ఎన్ అమలు కచ్చితంగా జరగాలని డిప్యూటీ డీఈఓ నాయుడు సూచించారు.

## అప్పలరాజును విడుదల చేయాలని సిపిఎం నిరసన



**దేవరాపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలం రాజయ్యపేటలో జరుగుతున్న బల్క్ డ్రగ్ పార్క్ పరిశ్రమను రద్దు చేయాలని, ప్రజల పక్షాన నిరసన తెలిపిన నాయకుడిని అక్రమ అరెస్టు చేయడం దారుణమని మండల సిపిఎం కార్యదర్శి బి.టి దొర అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం అప్పలరాజును అరెస్టును ఖండిస్తూ మండలలోని రామన్నపాలెం గ్రామంలో నిరసన తెలియజేస్తూ పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అదే నియోజకవర్గంలో హోం మినిస్టర్ గా ఉన్న అనిత ఆనాడు బల్క్ డ్రగ్ పార్క్ లాంటి పరిశ్రమం రద్దు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి. ఈనాడు అధికారంలోకి రాగానే ప్రజల పక్షాన నిలబడేటటువంటి రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా ఉన్న ఎం అప్పలరాజును అరెస్టు చేశారని, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ దొడ్డి దారిలో అరెస్టు చేయడం దుర్మార్గమని సిపిఎం పార్టీగా ఖండిస్తున్నాన్నారు. మర్డర్లు, రౌడీ షీటర్లు, దొంగతనాలు, స్మగ్లింగ్ చేసేటటువంటి కేసులు ఉద్యమాలు చేసేటటువంటి నాయకులు పైన పెట్టడాన్ని ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అప్పలరాజుని బేషరత్తుగా విడుదల చేయకపోతే జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని, అవసరమైతే బంద్ కూడా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు దేముడు, ఎరకన్న దొర, తామర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం, రామన్నపాలెం పరిశీలకుడుగా గంగూలి శీను



**అచ్యుతాపురం, జనవరి 20, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వైసీపీ గ్రామ పరిశీలకుని కమిటీ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా రెండు పంచాయతీలు భోగాపురం, రామన్న పాలెం వైసీపీ పార్టీ పరిశీలకుని గా యూత్ అధ్యక్షులు గంగూలీ శ్రీనుని సోమవారం జరిగిన వైసీపీ మండల పార్టీ సమావేశంలో నియమించారు. గ్రామాల్లో వైసీపీ కమిటీలు నియమించి ప్రతీ కార్యకర్తకు ఈనెల ఆఖరి కల్లా కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డ్స్, ఫ్రీగా హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్స్ పంపిణి చేయాలనీ నిర్ణయించారన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీను అన్నారు.

## కమ్మేసిన దట్టమైన పొగ మంచు



**అచ్యుతాపురం, జనవరి 20 మేజర్‌న్యూస్:** దట్టమైన పొగమంచును దాటి రాలేక సూర్యుడు. బద్దకించాడు. బారెడు పొద్దెక్కినా మంగళ వారం ఉదయం మంచు ముసుగు తొలగలేదు. ఈ శీతాకా లంలో మండల ప్రాంతంలో ఇంతలా మంచు కురిసింది ఇదేనేమో. మంచు కురిసిన సమయంలో రహదారుల్లో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తెల తెల్లవారుజామునుంచి ఉదయం 10గంటల వరకు మంచు కురుస్తుండటంతో పదడుగుల దూరంలో ఉన్న మనిషి కూడా కనిపించనంత మంచు కప్పేసింది. వాహనదారుకు రహదారి సరిగా కనిపించకపోవడంతో లైట్లు వేసుకొని నడిపారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహన దారులు 20, 30 కిలోమీటర్ల వేగంతో వాహనాలను నడపాల్సి వచ్చింది.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు



**పాయకరావుపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పాయకరావుపేటలో వాసవి క్లబ్ మరియు వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలంతా భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి,కార్యదర్శి మాత,కోశాధికారిణి నాగ దుర్గ,వనితా క్లబ్ సభ్యులు,వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి పాలిటెక్నిక్ లో హ్యాండీక్రాఫ్ట్స్ స్కిల్స్ చేతివృత్తుల నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు



**అచ్యుతాపురం, జనవరి 20, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజ్ కి హ్యాండీక్రాఫ్ట్స్ అండ్ కార్పెట్ సెక్టర్ స్కిల్ కౌన్సిల్ (చేతివృత్తుల నైపుణ్య శిక్షణ కేంద్రం) భారత్ ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మంజూరు చేసినట్లు ప్రశాంతి పాలిటెక్నిక్ చైర్మన్ దర్మిరెడ్డి ప్రసాద్ తెలిపారు. ఆటోక్యాడ్తో ఎంబ్రయ డరీ శిక్షణ, జ్యూలరీ డిజైన్, విలువ ఆధారిత వెదురు హస్తకళలు, లక్క బొమ్మల తయారీ మొదలగు అంశాలలో విద్యార్థి స్థాయినుండే వొకేషనల్ స్కిల్స్ పెంపొందిం చేందుకు ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ దోహదపడతుందని ఆయన తెలిపారు. ఈనెల 24న శనివారం హ్యాండీక్రాఫ్ట్స్ అండ్ కార్పెట్ సెక్టర్ స్కిల్ కౌన్సిల్ చైర్మన్ కెవెల్ రమేష్ మరియు చీఫ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ కుమార్ లు ప్రారంబిస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎంపికైన సత్యవరం విద్యార్థి



**నరసన్నపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఒడ్డు ఇందుమతి ఎవరెస్ట్ బేస్ క్యాంపు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఒకలా రత్నమాల తెలియజేశారు. జనవరి 22వ తేదీ నుండి కడప జిల్లా గండికోటలో నిర్వహించనున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఇందుమతి హాజరవుతుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఇందుమతిని అభినందించారు. డిసెంబర్ 28, 29వ తేదీలలో శ్రీకాకుళంలో నిర్వహించిన దివ్యాంగుల పరుగు పందెంలో ప్రథమ స్థానము పొందిన ఇందుమతి ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు ఎంపికైంది.

## వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల ఉత్సవ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కొణతాల సమీక్ష



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 20, మేజర్‌న్యూస్:** ఈనెల 24న అనకాపల్లి లో జరగనున్న 172 సంవత్సరాల చరిత్ర కలిగిన వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా ఈరోజు జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. పోలీస్ శాఖ మరియు జీవీఎంసీ అధికారులతో ఉత్సవ ఏర్పాట్లు రక్షణ, ట్రాఫిక్ సమస్యలు మరియు లైటింగ్ ఏర్పాట్లు కి సంబందించి సమీక్ష నిర్వహించి, వివరాలు అడిగి తెలుసుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి , పట్టణ సిఐ, పట్టణ ట్రాఫిక్ సిఐ , ఇతర అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 20, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో ఈరోజు అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పట్టణం పురివీధులు లో అమ్మవారి నీ వెండి రథంపై ఊరేగింపు మేళ తాళాలతో ఘనంగా జరుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేశారు. అనంతరం రామకృష్ణ ని ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి మూలవిరాట్టుకు క్షీరాభిషేకములు, పంచామృతాలు అభిషేకం నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వుప్పల రవిజవహర్, కార్యదర్శి శ్రీధరాల సోమరాజు, కోశాధికారి కడిమిశెట్టి అచ్యుతరామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధిమాణిక్. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్ ప్రారంభమైన సందర్భంగా

**- మోటరోలా** edge 60 PRO, edge 60 FUSION, moto g96 5G, moto g67 POWER, moto g57 POWER**, మరిన్ని మోడళ్లపై**

**ఎదురులేని రిపబ్లిక్ డే డీల్స్‌ను ప్రకటించిన** Motorola

**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** మొబైల్ ఫోన్ ఆవిష్కరణలలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ అగ్రగామిది AI స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా ఈరోజు తన బెస్ట్ సెల్లింగ్ స్మార్ట్‌ఫోన్‌లపై అద్భుతమైన రిపబ్లిక్ డే ఆఫర్లను ప్రకటిం చింది. వినియోగదారులకు సాటిలేని ధరలకు ఫీచర్-ప్యాక్డ్ 5+ పరికరాలకు అప్‌గ్రేడ్ అయ్యే ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ ఆఫర్లు ఈరోజు నుండి ప్రారంభమయ్యే ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్ సమయంలో అందుబాటులో ఉంటాయి. రిపబ్లిక్ డే సేల్‌లో భాగంగా, మోటరోలా తన పోర్ట్‌ఫోలియోలోని అత్యంత ఫీచర్-రిచ్ స్మార్ట్‌ఫోన్‌లను ఆకర్షణీయ మైన ధరలకు అందించడం ద్వారా వినియోగదారులకు సాటిలేని విలువను అందించడంలో తన నిబద్ధతను బలోపేతం చేస్తోంది.



# అక్రమ మద్యం అమ్మకాలు నిర్మూలన

**• ఆర్ అండ్ బి రోడ్ల రిపేర్లు చేయకపోతే ప్రజలతో ఉద్యమానికి సిద్ధం**
**• అధికారులకు సర్వసభ్య సమావేశంలో అల్టిమేటం జారీ చేసిన  చేసిన ఎమ్మెల్యే పంచకర్ల**

**పరవాడ, జనవరి 20, మేజర్‌న్యూస్:** పెందుర్తి నియోజకవర్గం లో బెల్ట్ షాపులు నిర్మూలన, మద్యం అక్రమ అమ్మకాలు నిలుపుదల చేయాలని ఎక్సైంజ్ అధికారులను కోరుతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు. అలాగే నియోజకవర్గంలో అత్యంత దీనస్థితి కి చేరిన ఆర్ అండ్ బి రోడ్ల రిపేర్ల విషయంలో అధికారుల వ్యవహరిస్తున్న తీరుపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ పరవాడ మండలంలో సింహాద్రి ఎన్టిపిసి , హిందూజా, కొన్నిఫార్మా పరిశ్రమలు కారణంగా వెదజల్లుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముకుందరావుకు సూచించారు. అలాగే అక్రమ మద్యం అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సేంజ్ అధికారులను కోరుతున్న వారు పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేద్దామని తాను అనుకుంటున్నానని ఇదే విషయాన్ని అధికారులు కూడా గమనించి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఆర్ అండ్ బి రోడ్ల రిపేర్లను యుద్ధ ప్రాతిపదికన చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. తాను సూచించిన అక్రమ మద్యం అమ్మకాలు నిలుపుదల,ఆర్ అండ్ బి రోడ్ల రిపేరు ,కాలుష్య నియంత్రణపై న, మండలంలో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యల పైన సంబంధిత అధికారులు 3 నెలలు లోపుగా చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి అధికారుల తీరుపై తాను ఉద్యమానికి సిద్ధమవుతానని హెచ్చరిక జారీ చేశారు.



నియోజకవర్గంలో కొందరి అధికారుల తీరువల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని గమనిస్తున్నానని ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకుని వారి ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని కోరుతున్నానని అన్నారు. అధికారులు ప్రభుత్వాన్ని మేరకే పని చేయాలని సూచించారు. అలాగే ఈ సమావేశంలో పలు శాఖల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ పైలా శ్రీనివాసరావు , సర్పంచులు సిరపురపుఅప్పలనాయుడు,బొద్దపు శ్రీనివాస్ ,చింతకాయల సుజాత ముత్యాలు, ఎంపీడీవో రమేష్ నాయుడు, ఇంచార్జి తాసిల్దార్ అరుణ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ షణ్ముఖ, ఐసిడిఎస్ సిడిపిఓ లలిత కుమారి, ఆర్ అండ్ బి జెఇ లలిత, విద్యుత్ సంస్థఏ ఇ,శేష సాయి, వెలుగు ఏపీఎం రంగారావు తో పాటు పలువురు అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఏపీఎన్జిఓ క్యాలెండర్ ఆవిష్కరణ



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 20, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వేతర ఉద్యోగుల సంఘం (ఏపీఎన్జిఓ) 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ క్యాలెండర్?ను ఆవిష్కరించారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

**క్యాలెండర్ ఆవిష్కరణ:** కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏబీఎన్ జీజీ ఓస్ రాష్ట్ర శాఖ రూపొందించిన డైరీ మరియు క్యాలెండర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. **ముఖ్య నాయకుల భాగస్వామ్యం:** ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోసచవతీతీచధ్యక్షులు పీలా రవి కుమార్ మరియు ప్రధాన కార్యదర్శి శేషుకుమార్ పాల్గొని, ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులతో పాటు సంఘం కార్యవర్గ సభ్యులు, జిల్లా స్థాయి ప్రతినిధులు మరియు పలువురు సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఉద్యోగుల ఆనందం:** కలెక్టర్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం పట్ల కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య వారధిగా ఉంటూ సేవలందిస్తామని జిల్లా అధ్యక్షులు పీలా రవి కుమార్ పేర్కొన్నారు.

# పాయకరావు బోనంగిలో పశు ఆరోగ్య శిబిరం

**పరవాడ, జనవరి 20, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా మంగళవారం పరవాడ మండలం పి.బోనంగిలో లంకెలపాలెం పశువైద్యులు డా.అనూష ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి ప్రారంభించి అధ్యక్షత వహించారు. రైతులు, పశుపో షకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న ఈ శిబిరాలలో పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు పశువులు అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు అత్యధిక సబ్సిడీతో పశు బీమా పథకాన్ని ఒకేసారి అమలు చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని డా.కీర్తి పశు పోషకులకు ఈ పథకం గురించి సంపూర్ణంగా వివరించారు.ఈనెల 19వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్యసేవలు అందించ నున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశుసంవర్ధకశాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి కోరారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు అదే సమయంలో పశు బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చన్నారు. బీమా వివరాలు ఇలా.ఒక రైతుకు గరిష్టంగా 10 ఆవులు లేదా గేదెలు, 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందులకు బీమా పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది అని వారు తెలిపారు.ఈ పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగపరుచుకోవాలని డా.రామకృష్ణ కీర్తి తెలిపారు.ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 22 పశువులకు పాటు 12 పాడి పశువులకు చూడి నిర్ధారణ తనిఖీలు,గర్భకోశ వ్యాధులకు



వైద్యం మరియు 46 లేగదూడలకు,గొర్రెలు,మేకలు మరియు పశువులకు నట్టల నివారణ మందులు అందించడం జరిగింది.ఈ శిబిరంలో సుమారు 135 పాడిపశువులకు వైద్య సేవలు అందించారు. పశువులు సకాలంలో ఎదకు రావడానికి మందులు,ఖనిజ మిశ్రమం ప్యాకెట్లు పాడి రైతులకు అందజేసారు.ఈ శిబిరాలలో వాడ చీపురుపల్లి పశువైద్యులు డా.పోతిరెడ్డి సురేష్ కుమార్, లంకెలపాలెం పశువైద్యులు డా.మట్టా అనూష వైద్య పరీక్షలు నిర్వహించారు.ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,నాయకులు, లంకెలపాలెం సిబ్బంది కల్యాణి, 1962 పశు సంచార వాహనం(అంబులెన్స్) సిబ్బంది డా. ఖైరున్నీసా,నందిని,దివ్య కిరణ్,పశు సంవర్ధక శాఖ సహాయకులు భాస్కర్,లక్ష్మణ్, గోపాలమిత్ర చిరంజీవి ఈ పశువైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## డ్వాక్రా సిఆర్పి లకు  శిక్షణ తరగతులు
## - ఏపీఎం బాలరాజు




**మునగపాక, జనవరి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక  మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం అధ్యక్షురాలు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో మట్నదటి బ్యాచ్ గా 51మంది ఇ .నారీ మరియు సిఆర్పిలు లు మొదటి బ్యాచ్ నకు శిక్షణ ఇవ్వడం జరిగినది, ఈ సమావేశంలో అతిథిగా ఏపీఎం బాలరాజు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యంగా ఈ శిక్షణలో అంశాలు సంస్థాగత నిర్మాణం గూర్చి, బ్యాంకు లింకేజీ, వ్యవసాయ ఆధారిత జీవనోపాధి, వ్యవసాయతర జీవన ఉపాధి మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ సమావేశంలో ఇ నారీ అంటే గతంలో గ్రామ సంఘం లో వివో ఏలు ఉండేవారు వివో లో 30 నుండి 60 వరకు సంఘాలు ఉండేవి వాటి సమావేశాలు, మరియు పుస్తక నిర్వహణ, ఆన్లైన్ ఫోన్ లో గ్రామ సంఘాల నిర్వహణ మరియు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో కొంత జాప్యం జరిగేది, దానిని అధిగమించడానికి ఇ నారీ మరియు సి అర్ పి వ్యవస్థ ను ప్రభుత్వం తీసుకురావడం జరిగింది.

## పైపులైను పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ



**మునగపాక, జనవరి 20, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామ పంచాయతీ పరిధిలో బీసీ కాలనీలో మంగళవారం లీకేజైనా పైపులు స్థానంలో కొత్త పైపులు వేసిన వాటిని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస, సర్పంచ్ దిమ్మల అప్పారావు పర్యవేక్షించారు, అలాగే నాలుగో వార్డ్ లో జంగిల్ క్లీనింగ్, 11వ వార్డులో డ్రైనేజీ క్లీనింగ్ చేయి పనులను గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు పరిశీలిస్తున్నారు, మా పంచాయతీ పాలకవర్గం ముఖ్యంగా తాగునీటికి, పారిశుద్ధ్యం క్లీనింగ్ లోను, వీధిలైట్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారుస్తున్నామని సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు

# రథసప్తమి మహోత్సవం సందర్భంగా ఏర్పాట్లపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేసిన  కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 20, మేజర్‌న్యూస్:** రాజుపాలెం గ్రామంలో కొలువై ఉన్న  సూర్యనారాయణమూర్తి దేవస్థానం ఈనెల 25న ఆదివారం జరుగు  సూర్యనారాయణమూర్తి రథసప్తమి మహోత్సవ కార్యక్రమం ప్రభుత్వ అధికారులతో ఏర్పాట్లపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేసిన  మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు  కొణతాల రామకృష్ణ. ఈ కార్యక్రమం ఏర్పాట్లపై క్యూలైన్లు, రోడ్లు, పార్కింగ్, దర్శనార్థమై విచ్చేసే భక్తులకు  వసతులు, పర్యవేక్షణ చేసి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు, లైటింగ్, మంచినీరు, ఆరోగ్యం, రక్షణ, ట్రాఫిక్ సమస్యలు గురించి, చుట్టుపక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని వస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు  చేయాలని అధికారులకు, దేవస్థానం కమిటీ సభ్యులకు  తగు సూచనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు రామకృష్ణ ని స్వామివారిని దర్శింప చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.  ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి , సీఐ అశోక్ కుమార్  , ట్రాఫిక్, మెడికల్ అండ్ హెల్త్, ఫైర్ డిపార్ట్మెంట్ల అధికారులు, దేవస్థానం కమిటీ మరియు కూటమి నాయకులు  పాల్గొన్నారు.

# రఘును అభినందించిన మేలుకొలుపు ఉత్సవ నిర్వాహకులు

**పూసపాటిరేగ, జనవరి 20, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాలు మండలంలోని కొవ్వాడ పంచాయతీలో ఘనంగా జరగడంతో సర్పంచ్ కొవ్వాడ రఘును మేలుకొలుపు ఉత్సవ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.



పంచాయతీలో రంగవల్లుల నుంచి నియోజకవర్గ స్థాయిలో క్రీడా పోటీలు వరకు జనసేన నాయకుడు, సర్పంచు కోట్ల రఘు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు పేర్కొన్నారు. రఘు నిర్వహించిన సంక్రాంతి సంబరాలను మిగిలిన పంచాయితీలు కూడా ఆదర్శంగా తీసుకుని ఆయా పంచాయితీలలో రంగవల్లులతోపాటు క్రీడా పోటీలను కూడా నిర్వహించడం జరిగిందని మేలుకొలుపు వంటి సనాతన ఆచారాలను కూడా రఘు ప్రోత్సహించడం ద్వారా తాజాగా జరిగిన సంక్రాంతి సంబరాలు ప్రజల్లో సుఖసంతోషాలను నింపాయని ఈ సందర్భంగా మేల్కొలుపు ఉత్సవ నిర్వహకులు పేర్కొన్నారు. సంబరాలు ఘనంగా నిర్వహించిన రఘుకు ఈ సందర్భంగా మేలుకొలుపు ఉత్సవ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# కళల పట్ల అభిరుచిని పెంపొందించాలి





**పూసపాటిరేగ , జనవరి 20, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలోనే కళల పట్ల అభిరుచిని పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ఏ. రాజకుమార్, బి. పాపినాయుడులు అన్నారు. మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయిలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమలోని ప్రతిభను, సృజనాత్మకతను చూపించేందుకు ఇది ఒక మంచి వేదికన్నారు. అలాగే పిల్లల్లో ఉత్సాహం, ఆనందం పెంచుతూ వారి సమగ్ర అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందన్నారు. అంశాల వారీగా మండల స్థాయిలో ప్రతి కనబరిచిన విద్యార్థులను బుధవారం ప్రభుత్వ జిల్లా ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో జరుగు జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. కాగా ఈ రంగోత్సవ పోటీలలో వివిధ పాఠశాల నుండి పాల్గొన్న విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచడం తోపాటు చాలా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# డొంకిని వలస, తెంటువలసల్లో పశు ఆరోగ్య శిబిరాలు విజయవంతం

**బాడంగి, జనవరి 20, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 31 వరకు బాడంగి మండలంలో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మంగళవారం డొంకిని వలస మరియు తెంటువలస గ్రామాల్లో మంగళవారం పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ముందుగా డొంకిని వలస గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని వైస్ ఎంపీపీ పాలవలస గౌరు, గ్రామ సర్పంచ్ బి. సింహాచలమ్మ ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 58 చూడు పరీక్షలు నిర్వహించగా, 102 పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. అలాగే 44 పశువులకు గర్భకోశ చికిత్సలు చేయడంతో పాటు కోళ్లకు వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పాలవలస గౌరు, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం. సతీష్ కుమార్ నాయుడు మాట్లాడుతూ గోకులాలు-పల్లె పండగ, బహువార్షిక పశుగ్రాసాల సాగు-హరితగోపాలం, పశు బీమా పథకం, పశు కిసాన్ క్రెడిట్ కార్డు, నాణ్యమైన ఇన్పుట్ సరఫరా, లింగ నిర్ధారిత వీర్య పంపిణీ వంటి ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా తెంటువలస గ్రామంలో కూడా పశు ఆరోగ్య శిబిరం



నిర్వహించారు. ఈ శిబిరంలో 45 చూడు పరీక్షలు, 152 పశువులకు నట్టల నివారణ మందులు, 42 పశువులకు గర్భకోశ చికిత్సలు చేపట్టారు. అలాగే 40 కోళ్లకు వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పశు సంవర్ధక పథకాలపై డాక్టర్ ఎం. సతీష్ కుమార్ నాయుడు వివరించారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ తెంటు చిరంజీవులు గారు మరియు వెటర్నరీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏఎంసీ చైర్ పర్సన్ గేదెల గాయిత్రి



**నెల్లిమర్ల, జనవరి 20, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్ పర్సన్ గేదెల గాయత్రి సూచించారు. దన్నానపేట పంచాయతీ పరిధి కోరాడపేట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఎఎంసి చైర్ పర్సన్ గాయిత్రి మాట్లాడుతూ పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పాడి రైతులు వినియోగించుకోవాలని సూచించారు. పశువులకు సీజనల్ వారీగా వచ్చే వ్యాధులకు వైద్యమందించాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబాడీ క్రీడా నిర్వాహణకు టీ షర్ట్ల వితరణ

పూసపాటిరేగ, జనవరి 20, మేజర్ న్యూస్: మండలంలోని రెల్లివలస గ్రామానికి చెందిన నవీన్, మోహన్ సాయి, మానస కుమార్, తేజ స్థానిక జడ్పి ఉన్నత పాఠశాల లో చదువుతున్న కబడ్డీ క్రీడాకారులకు టీ షర్ట్ లను వితరణగా మంగళవారం అందజేశారు. తన తాతగారైన పైడిరాజు జ్ఞాపకార్థం టీ షర్ట్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బలివాడ శంకర్రావు సమక్షంలో టీ షర్టులను వితరణగా అందజేశారు. కబడ్డీ పోటీల్లో రాణించాలన్న ఉద్దేశంతో వారికి కూడా ఒక డ్రెస్ కోడ్ ఉండాలన్న ఆలోచనతో ఈ చిరు సాయాన్ని అందించినట్లు వితరణ దాతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# ముంజేరులో ఎల్.అండ్.టి ఆధ్వర్యంలో మొక్కల నాటింపు



**భోగాపురం, జనవరి 22, మేజర్ న్యూస్ :** భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలో అనుకూల ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దీనివలన భవిష్యత్తులో పర్యావరణం మరింత వృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఎల్. అండ్.టి ప్రాజెక్ట్ మేనేజర్ జీవ డేవిడ్ అన్నారు. మండలంలోని ముంజేరు ఉన్నత పాఠశాలలో ఎల్.అండ్.టి ఆధ్వర్యంలో సుమారు 300కు పైగా మొక్కలను నాటారు. గణతంత్ర దినోత్సవం నాటికి విమానాశ్రయ పరిధి లోని సుమారు 5000 మొక్కలకుపైగా నాటే కార్యక్ర మాన్ని పూర్తి చేస్తామని ఎల్ఎంటి ప్రతినిధులు తెలియజేశారు. ఇప్పటికే మైదానాలు, చెరువుగట్లు తదితర ప్రాంతాల్లో వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ హెచ్ఎస్ చంద్రశేఖర్, ఎస్సై సూర్యకుమారి, స్కూల్ కమిటి చైర్మన్ పిడుగు హేమలత, ఎంపీటీసి పిడుగు రాంబాబు, డి.ఎస్.రాజు, జిఎంఆర్ ప్రతినిధి సుబ్బారావు, స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సన్యాసిరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## చిరుధాన్యాలు సాగు చేస్తే

# అధిక దిగుబడులు సాధించవచ్చు

– వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు





**పాచిపెంట, జనవరి 20, మేజర్ న్యూస్ :** చిరుధాన్యాలు సాగు చేసినట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో మంగళవారం మూట కూడు గిరిజన గ్రామంలో పొల పిలుస్తుంది అను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు గిరిజన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన రైతులు చిరుధాన్యాలు సాగు విస్తీర్ణన్ని పెంచాలని అలాగే చిరుధాన్యాలకు మార్కెట్లో మంచి గిరాకీ లభిస్తుందని తెలిపారు. మార్కెట్లో బియ్యం ధర కేజీ 30 నుండి 40 రూపాయలు ఉంటే రాగులు 50 రూపాయలు పలుకుతుందని కాబట్టి రైతులు చిరుధాన్యాల సాగును పెంచాలని అన్నారు. ప్రభుత్వం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 నుండి అధిక మద్దతు ధర కల్పిస్తూ చిరుధాన్యాలను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని కాబట్టి అత్యధిక పోషకాలు ఉన్న చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని కోరారు. అలాగే పెరటి కూరగాయల సాగును పెంచుకోవాలని కూరగాయల కోసం చాలా దూరం వెళ్లాల్సి వస్తుంది కాబట్టి రైతులందరూ తమ పెరటిలోనే కూరగాయల సాగును చేపడితే ఆరోగ్యవంతమైన కూరగాయలు అందుతాయని పిల్లల ఆరోగ్యం కూడా బాగుంటుందని మార్కెట్లో దొరికే కూరగాయలు అత్యంత విషపూరితంగా ఉంటున్నాయని తెలిపారు. అనంతరం రైతులకు ఉచితంగా కూరగాయలు విత్తనాలను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్, క్లస్టర్ ఇన్చార్జి సురేష్, ఐ సి ఆర్ పి రాజు మరియు రైతులకు పాల్గొన్నారు.

## నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం "పొట్నూరు"



**గుర్ల, జనవరి 19 మేజర్ న్యూస్** : నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం విజయనగరం పూలు బాగ్ నందు ఉన్న జగన్నాథ ఫంక్షన్ హాల్ లో జరగనున్నదని మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా,పార్టీ జాతీయ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నేడు జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మార్గదర్శకత్వంలో, జిల్లా పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ మరియు ప్రజా పక్షాన పోరాడే అంశాలపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు జరుగుతున్న ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సమావేసానికి ముఖ్య అతిథులుగా హాజరుకాబోతున్న బొత్స సత్యనారాయణ(మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నేత) కురసాల కన్నబాబు(రీజనల్ కో-ఆర్డినేటర్) బెల్లాన చంద్రశేఖర్( మాజీ ఎంపీ)వీరితో పాటు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు హాజరవుతారన్నారు. ఉదయంపది గంటలకు విజయనగరం పూలు బాగ్ నందు ఉన్న జగన్నాథ ఫంక్షన్ హాల్లో జరగనున్నది.ఈ సమావేశానికి మండల ముఖ్య నేతలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా సైనికులు మరియు కార్యకర్తలు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మునిసిపల్ అధికారు అబద్ధపు వివరణ ఇవ్వకండి : సిఐటియు



**బొబ్బిలి, జనవరి 20, మేజర్ న్యూస్** : గత నెల డిసెంబర్ 26న బొబ్బిలి మున్సిపల్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే బేబి నాయన పాల్గొన్న గ్రీవెన్స్ కార్మికుల సమస్యలను తెలియజేశారు. అందులో మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందులో చనిపోయిన రిటైర్ అయిన పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు పని కల్పించడం, కార్మికులకు యూనిఫారం, చెప్పులు, సబ్బులు ఇవ్వాలి, చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియా 2 లక్షలు, దహన సంస్కరణకు 15000/- ఇవ్వాలని కోరారు. కమిషనర్ ఎండార్స్మెంట్ ద్వారా మా సంఘానికి వివరణ ఇస్తూ చనిపోయిన రిటైర్ అయిన పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు పని కల్పించాలని ఎటువంటి జీవోలు లేవు 2. యూనిఫారాలు చెప్పులు సబ్బులు జనవరి 13న ఇచ్చేసాం 3. నేటి వరకు చనిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియా 2 లక్షలు దాన సంస్కారాలుకు 15000/- ఎటువంటి పెండింగ్ లేకుండా చెల్లించడం జరిగింది. అబద్ధపు ఎండార్స్మెంట్ లెటర్ ఇచ్చారు. గత సంవత్సరం జలగడుగుల శ్యామల కుమార్, బండి రాజు, అంతరపిల్లి అప్పారావు చనిపోయారు. నేటి వరకు ఈ 3 కుటుంబాల వారసులకు ఉద్యోగం ఇవ్వలేదు. జలగడుగుల శ్యామల కుమార్, బండి రాజు కు ఈరోజు వరకు ఎక్స్ గ్రేషియా 2 లక్షలు దాన సంస్కరణకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. 105 మంది పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులకు ఒక్క సబ్బు బిళ్ళ గిద్దెడి నూనె ఇవ్వలేదు. మేము గ్రీవెన్స్ లో పెట్టిన సమస్యలు పరిష్కారం చేయకుండా మీరు పెట్టిన గ్రీవెన్స్ లో సమస్యలన్నీ పరిష్కరించినట్లు ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చారు. మాకు ఎండార్స్మెంట్ లెటర్ ఇస్తున్నారు. చనిపోయిన కుటుంబాల వారసులకి పని అవ్వాలంటే జీవో కావాలా మరి ఏ జీవో ఉందని ఈ మధ్యకాలంలో మున్సిపాలిటీలో కొందరికి పని ఇచ్చారు. వాళ్ళు డబ్బులు ఇచ్చారనే మేమైతే డబ్బులు ఇవ్వమనే ఇంత మోసమా మీ అబద్దాలతో ఎమ్మెల్యే గారికి చెడ్డపేరు తేకండి అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. శంకర్రావు యూనియన్ నాయకులు యుగంధర్ వాసు గౌరీ జి శంకర్రావు కార్మికులు అన్నారు.

# తాసిల్దార్ రమణ అధ్యక్షతన రాజకీయ అఖిలపక్ష సమావేశం



**పూసపాటిరేగ (మేజర్ న్యూస్)** : పూసపాటిరేగ మండల తాసిల్దార్ రమణ అధ్యక్షతన జరిగిన రాజకీయ అఖిలపక్ష సమావేశం మంగళవారం జరిగింది. రాజకీయ అఖిలపక్ష సమావేశంలో జనసేన పార్టీ తరపున జలపారి శివ, వైకాపా తరుపున పతివాడ అప్పలనాయుడు, మహంతి శ్రీనివాసరావు, తెదేపా తరుపున మహంతి శంకరరావు, భాజాపా తరుపున రాము నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశం లో పలు కీలక అంశాలను సహాయ ఎన్నికల అధికారి, తాసిల్దార్ రమణ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.వాటిలో ప్రధానంగా..

1. 1200 ఓటింగ్ మించి ఏ పోలింగ్ బూతులో ఓటర్లు ఉండరాదు. ఒకవేళ పరిమితి మించితే కొత్త పోలింగ్ బూత్ ఏర్పాటు లేదా అదే పంచాయితీలో ఉన్న మరో బూత్లోకి మిగిలిన ఓటర్లను చేరుస్తారు.
2. పోలింగ్ బూత్లో ఎలక్షన్ కమిషన్ వారి నిబంధనల మేరకు ఏవైనా వసతుల కల్పనలో లోపం ఉన్నట్లయితే వేరే ప్రత్యామ్నాయ భవనం కల్పించడం జరుగుతుంది.
3. పోలింగ్ బూత్ కు హామ్లెట్ విలేజ్ కు మధ్య 2కిమీల దూరం ఉండరాదు.ఒకవేళ పరిమితి దూరం మించినట్లయితే ఆ గ్రామ ఓటర్లకు అందుబాటులో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.
4. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు/వలస ఓటర్లు/నకిలీ ఓటర్లను గుర్తించి ఓటరు జాబితా సవరించడంలో పార్టీలు భాగస్వామ్యం తప్పనిసరి.
5. కొత్త ఓటర్లు నమోదు నిరంతరం జరిగే ప్రక్రియ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులను ఓటర్లుగా నమోదు చేయించాలి.
6. "ఒకే కుటుంబం-ఒకే డోర్ నంబర్-ఒకే వార్డు" అనే నినాదంతో ఓటరు జాబితాలో వేర్వేరు చోట్ల తప్పుగా నమోదు కాబడిన కుటుంబ సభ్యులకు ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీలకు చెందిన వారు సమావేశంలో చర్చించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## బాల్యవివాహాలు ఒక సామాజిక దురాచారం



**బాడంగి, జనవరి 20 (మేజర్ న్యూస్)** : మండలంలోని గొల్లాది గ్రామ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కే. గౌరమ్మ ఆధ్వర్యంలో జరగగా, గ్రామ ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులకు విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాల నివారణ, బాలికల భద్రత, ఆరోగ్యం మరియు పిల్లల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారమని, ఇవి పిల్లల విద్యను మాత్రమే కాకుండా వారి సామాజిక అభివృద్ధి, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తాయని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా, చిన్నపిల్లలను సురక్షితంగా పెంచడమే ప్రతి కుటుంబం బాధ్యత అని, పిల్లల చదువు పూర్తయ్యే వరకు వివాహాలు జరగకూడదని, కుటుంబాలు తమ పిల్లల హక్కుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తుల్లో బాల్య వివాహాలపై అవగాహన పెరిగిందని, గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. వారితోపాటు అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బైరిపురం మత్తుపదార్థాల నియంత్రణకై ఎస్సై చర్యలు



**మెరకముడిదాం జనవరి 20 మేజర్ న్యూస్** : బైరిపురం గ్రామంలో బుధ రాయవలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ అవగాహన సదస్సుకు గ్రామంలో యువత, ప్రజా ప్రతినిధులు, పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మండలంలో పలు గ్రామాల్లో ప్రజలకు లిక్కర్, గంజాయి, మాదకద్రవ్యాల వాడకంపై తెలుగే అనర్థాలపై బుధరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ విస్తృతంగా చర్యలు చేపడుతున్నారు. మండలంలో పలు పంచాయతీల్లో సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల నిరోధముపై ప్రజల్లో అవేర్నెస్ కల్పిస్తూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఎస్సై లోకేష్ కుమార్ మంగళవారం బైరిపురం గ్రామంలో యువతతోను, పెద్దలతోను ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై సుదీర్ఘంగా వివరించారు.

ముఖ్యంగా జన సంచారం చేసే బహిరంగ ప్రదేశాల్లో మత్తు పదార్థములను సేవించడం నేరమని అన్నారు. అలాంటి చర్యలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావడం పైన స్పందిస్తూ ఇకపై అలాంటి చర్యలు చేపట్టరాదని కోరారు. ఆన్లైన్ యాప్ తో మోసపోతున్న యువతకు వాటి పట్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పలు సూచనలు సలహాలను అందించారు. యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ, గంజాయి మత్తు పదార్థములు జోలుకు యువత వెళ్ళి వారి జీవితాలను పాడు చేసుకోవద్దని కోరారు. ఈ సమావేశమునకు బైరిపురం గ్రామంలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# ఎమ్మార్సీలో మండల స్థాయి రంగోత్సవ పోటీలు



**నెల్లిమర్ల, జనవరి 20, మేజర్ న్యూస్** : నెల్లిమర్ల ఎంఆర్సీ కార్యాలయంలో వికసిత్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల స్థాయి రంగోత్సవ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, సిద్ధాంతం త్రినాథ్ రావు ప్రారంభించారు. డ్రాయింగ్ పోటీలు, రంగోళి పోటీలలో సారిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల బృందం గెలుపొందింది. గుడ్ హ్యాండ్ రైటింగ్ పోటీలలో కొండగుంపాం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మేఘన, ఫోక్ సాంగ్ పోటీలలో నెల్లిమర్ల అంబేద్కర్ గురుకులం విద్యార్థినుల బృందం విజయం సాధించారు. మండల స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులు వేణుగోపాలపురం డైట్ కళాశాలలో 2న నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని ఎంఇఓలు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల విద్యకు అధిక ప్రాధాన్యం : సహితవిద్యా సమన్వయకర్త సూర్యారావు





**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** భవిత కేంద్రాన్ని జిల్లా సహితవిద్యా సమన్వయకర్త ఎస్.సూర్యారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో జరుగుతున్న ఫిజియోథెరపీ చికిత్సను పరిశీలించి సంతృపి వ్యక్తం చేశారు. ఈ సేవలు జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో జరుగుతున్నాయని అవసరం ఉన్నవారు వినియోగించుకోవాలని, భవిత కేంద్రాలు,స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఉన్న ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు విద్యా సేవలతో పాటు సమగ్ర శిక్ష ద్వారా గర్ల్స్ స్టైఫండ్, రవాణా, ఎస్కార్ట్, హోంబేస్డ్, రీడర్ అలవెన్సులు 300 ట్రాన్స్పోర్ట్, ఎస్కార్టులకు 600 చొప్పున 6 నెలలకు వారి తల్లిదండ్రుల ఖాతాకు జామచేయబడ్డాయి మిగతా బకాయిలు కూడా త్వరలో జమచేయబడతాయని అంతే కాకుండా దివ్యాంగులను స్పెషల్ ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించారని అంతే కాకుండా దివ్యాంగుల్లో ఒకేషన్ స్కిల్స్,క్రియేటివ్ యాక్టివిటీస్‌లో భాగస్వామ్యం చేయడం కోసంవృత్తి విద్యా ఉపాధ్యాయుల ద్వారా వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలుపుతూ రికార్డులు పరిశీలించి భవిత కేంద్రం ద్వారా అందుతున్న సేవలకు సంతృపి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఎంఈఓ తిరుమల ప్రసాద్, ఐఈఆర్పీలు చింతల రాజేశ్వరి, తెజేశ్వని పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు



**రామభద్రపురం, జనవరి 20 (మేజర్ న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఐసీడీఎస్ సూపర్వైజర్ కృష్ణకుమారి హెచ్చరించారు. బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బూసాయ వలస, కొట్టక్కి గ్రామాల్లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ఈ బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను పిల్లల తల్లిదండ్రులకు, తల్లులకు వివరించారు. అలాగే బాల్య వివాహ నిరోధక చట్టం గురించి హెల్ప్ లైన్ నెంబర్లు గురించి కూడా సూచనలు, సలహాలు అందించారు. బాల్య వివాహాలు చేయడం వలన అమ్మాయిలు వేగంగా అనారోగ్యానికి గురవుతారని, దీనిపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కృష్ణ కుమారి, సూర్యరత్నకుమారి, వన్దేవ్ సెంటర్ ప్రతినిధులు అనితా, రమాదేవి, డిసీపీయు సరస్వతి, అంగన్వాడీ కార్యకర్తలు, టీసర్ మంగమ్మ, హెలాఫర్ రామలక్ష్మి, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# పాడి సంపదే ధ్యేయంగా రైతులు వృద్ధి చెందాలి : డా శ్రీలక్ష్మి





**గుర్ల,జనవరి 20, మేజర్ న్యూస్ :** పాడి రైతులంతా పాడిసంపదే ధ్యేయంగా వృద్ధి చెందాలని పశువైద్యాధికారిణి టి.శ్రీలక్ష్మి రైతులకు సూచించారు. చింతలపేట,పెనుబర్తి గ్రామాలలో మంగళవారం పశు వైద్య శిబిరాలను నిర్వహించారు.పాడి రైతులంతా ఆయా పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల19 నుంచి31వరకు మండలంలో అన్ని గ్రామాలలో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయా గ్రామాలలో శిబిరాలను నిర్వహించినప్పుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మంగళవారం చింతలపేట గ్రామంలో నిర్వహించి శిబిరంలో శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా10పశువులకు చూడు పరీక్షలు నిర్వహించగా,47 పశువులకు నట్టల నివారణ 24 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు.అలాగే14 పశువులకు గర్భకోశ చికిత్సలు చేయడంతో పాటు కోళ్లకు వ్యాక్సినేషన్ నిర్వహించారు.పెనుబర్తి గ్రామంలో కూడా పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో21పశువులకు చూడు పరీక్షలు,120 పశువులకు నట్టల నివారణ చికిత్స చేయగా48 దూడలకు నట్టల నివారణ మందులు వేశారు,28 పశువులకు గర్భకోశ చికిత్సలు చేపట్టగా32 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. చింతలపేట గ్రామంలో 30 మంది పాడిరైతులు పెనుబర్తి గ్రామంలో 60 మంది పాడిరైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకున్నారు.ఆయా గ్రాములలో నిర్వహించిన పశువైద్య శిబిరాలను గ్రామ పెద్దలు పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు వైద్యాధికారులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహణ



**గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్ :** మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్య శిబిరముకు సంబంధించిన వాల్ పోస్టర్లను గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి గౌట్టాపు తేజేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు గౌట్టాపు లక్ష్మశీ నాయుడు మాస్టారు, ఉల్లిభద్ర పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ తదితరులు ఆవిష్క రించారు.గ్రామంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథక సౌజన్యం తో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరమును ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ ప్రతినిధి గౌట్టాపు తేజేశ్వరరావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగ పడ తాయని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గౌట్టాపు లక్ష్మశీ నాయుడు మాస్టారు మాట్లాడుతూ పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలలో రైతులు తమ పశువులకు చికిత్సలు నిర్వ హించాలని కోరారు.ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఈనెల 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ను ఆయా గ్రామాలలో నిర్వహించ డం జరుగుతుందన్నారు. పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్ర మంలో పశు వైద్య సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి



**చీపురుపల్లి జనవరి 20 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం 2,5 లను జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది హాజరును, హాజరు పట్టికలను పరిశీలించారు. విధులకు గైర్హాజరైన సిబ్బందిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రెండు సచివాలయాలకు గాను ఐదో సచివాలయం డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్ లు ఇద్దరు మాత్రమే ఉండడంపై మండి పడ్డారు. అదే సచివాలయం కార్యదర్శి గైర్హాజరుపై ఆరా తీయడంతో గుండెపోటు తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు చెప్పడంతో సంబంధిత వివరాలు అందజేయాలని ఆదేశించారు. ఆన్లైన్ హాజరు నమోదు కానివారికి షోకాజ్ నోటీసులివ్వాలని మండల స్థాయి అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే గురించి ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలును కలెక్టర్ పరిశీలించారు.

## పశువైద్య శిబిరంలో నట్టల నివారణ మందులు పంపిణీ



**రామభద్రపురం, జనవరి 20 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని గొల్లలపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో 55 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 36 లేగ దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్టు పశువైద్యాధికారి అప్పలనాయుడు తెలిపారు. అలాగే 75 పశువులకు సాధారణ చికిత్సలు కూడా చేశారు. ఈ సీజన్లో వచ్చే పశువ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే 1050 గొర్రెలు, మేలకు నట్టల నివారణ మందు, 200 కోళ్లకు నట్టల నివారణ మందు, 26 పశువైలకు చూడి పరీక్షలు, 500 గొర్రెలు, మేలకు షిఫాక్స్ టీకాలు వేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## సచివాలయాలకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : ఎంపీడీవో రత్నం



**రామభద్రపురం, జనవరి 20 (మేజర్ న్యూస్) :** సచివాలయాలకు వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో రత్నం సూచించారు. మండల పరిధిలోని రావివలస సచివాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులు పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన గ్రీవెన్లను ఎంతవరకు పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల్లో ఎన్నో పౌర సేవలు అందుతున్నాయని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా సచివాలయంలో యుఎఫచవతీతీచస్ సర్వేకు సంబంధించి సర్వే ఏ విధంగా చేస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండకెంగువ సచివాలయాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో సన్యాసిరావు, రావివలస పంచాయతీ కార్యదర్శి బొద్దూరు శ్రీనివాసరావు, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ చిట్టూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ-నారి, సిఆర్‌పిలకు శిక్షణ

### – జిల్లా డిఆర్‌డిఏ డిపిఎమ్ బాదిరెడ్డి బంగారమ్మ – మహిళా సంఘాల ఆర్థిక సాధికారత ప్రభుత్వ లక్ష్యం
### – మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు






**గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వెలుగు ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై మహిళా సంఘాల సభ్యులు మరియు ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ఈనారి మరియు సిఆర్పిలకు శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ బ్యాంకు లింకేజ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ బాదిరెడ్డి బంగారమ్మ అన్నారు.

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై మహిళా సంఘాల సభ్యులు మరియు ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ఈ-నారి మరియు సిఆర్‌పిలకు మంగళవారం నుంచి నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్యాంకు లింకేజీ డీపీఎం బాదిరెడ్డి బంగారమ్మ మాట్లాడారు. రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో వెలుగు ద్వారా మండలంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను డ్వాక్రా మహిళా సంఘాలకు మరింత చేరువ చేసేందుకు ప్రస్తుతం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడ తాయని పేర్కొన్నారు. వెలుగు ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సాధికారత, సామాజిక అభి వృద్ధి, ఉపాధి కల్పన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నా రు.ఇందులో భాగంగా డ్వాక్రా మహి ళలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు, ఉన్నతి, స్త్రీ నిధి రుణాలను పెద్ద మొత్తంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం లో వెలుగు సిసిలు చందాన తిరుపతిరావు, తోయక చంద్ర మోహన్, వడిసాపు లక్ష్మణరావు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి(శాంతి),కొప్పర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు

### – ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి – అక్కేన మధు,నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు
### – ప్రభుత్వ విప్ జగదీశ్వరికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ రామారావు







**గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్ :** మండలంలో పలు గ్రామాల రహదారుల అభివృద్ధి నిమిత్తం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పాటు పీఎం జన్ మాన్ కింద పెద్ద ఎత్తున నిధులు మంజూరు అయ్యా యని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబా బు)లు వెల్లడించారు.మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో మంగళవారం ఎంపీపీ రామారావుతో పాటు రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరే షన్ డైరెక్టర్ అక్కేన మధు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు స్థానిక విలేకరులతో మాట్లాడారు.మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయ తీలలో రహదారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయమును కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నా రు.ఈమేరకు మరమ్మతులకు గురైన రహదారులను తారు రోడ్లు నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు అయ్యే లా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపిం చడం జరిగిందన్నారు.ఈనేపథ్యంలో ప్రస్తుతం తారు రోడ్ల నిర్మాణం నిమి త్తం ప్రస్తుతం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెద్దూరు గ్రామం నుంచి బురద వెంకటాపురం గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిర్మాణం నిమిత్తం రెండు కోట్ల 50 లక్షల రూపా యలు,అదే విధంగా పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి చిలకాం గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిర్మాణ నిమిత్తం 96 లక్షల రూపాయలు, కొంకడివరం గ్రామానికి తారు రోడ్డు రహదారి నిర్మాణ నిమి త్తం కోటి రూపాయలు ఆర్ అండ్ బి రహదారి నుంచి సన్యాసిరాజుపేట గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిర్మాణం నిమిత్తం కోటి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు య్యాయని ఎంపీపీ రామారావు, అక్కేన మధు, అంబటి రాంబాబులు వెల్లడించారు.అదే విధంగా పిఎం జన్ మాన్ పథకం కింద చినగుడబ పంచాయతీ పరిధిలోని గదబవలస గ్రామానికి వెళ్లే రహదారి అభివృద్ధి నిమిత్తం 42 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమలవాని వలస గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం కోటి ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూ రు అయ్యాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల లో తారు రోడ్డు రహదారుల నిర్మా ణం నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేందుకు కృషిచేసిన కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఎంపీపీ ఉరిటి రామారావుతో పాటు, రాష్ట్ర కొప్పుల కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)లు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్తం పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

**గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్ :** అర్తం మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు మంగళవారం పాఠశాల ప్రధానో పాధ్యాయులు కంచుమోజు రామ్మో హనరావు మాస్టారు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈమేరకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు అయిన రామ్మోహనరావు మాస్టారు ఆధ్వర్యంలో ఇప్పటికే పలు గ్రామాల్లోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అర్తం మండల పరిష త్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రామ్మోహనరావు మాస్టారు పాఠశాల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. దాతల సహకారంతో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం పాఠశాల ఆవ రణలో సరస్వతి దేవి విగ్రహంకు రామ్మోహనరావు మాస్టారు ఆధ్వర్యంలో సరస్వతిదేవి విగ్రహంను ఏర్పాటు చేసేందుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. విగ్రహం నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రతిష్ఠా కార్యక్రమం చేపట్టనున్నామని రామ్మోహనరావు మాస్టారు తెలిపారు.



## అంబేద్కర్ మార్గంలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి

### – జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు ఒక వ్యక్తి కాదు, ఆయనొక గొప్ప ఆలోచన అని, ఆ ఆలోచనే ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు.పాలకొండ మండలం లంబూరు పంచాయతీ గరుగుబల్లి గ్రామంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న విగ్రహాన్ని ఆవిష్కరించి, అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం పొలంలో విత్తనం వేసి ఎరువులు వేస్తే పంట పండుతుంది. కానీ, అంబేద్కర్ గారు ఏ ఆధారం లేని చోట, అణచివేత అనే బండరాళ్ల మధ్య పుట్టి, ఆ బండలను చీల్చుకొని మొలకెత్తిన మహాశక్తి. చిన్నతనం నుండి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నా, వాటిని ధైర్యంతో ఎదిరించి ఈ దేశానికే దిక్సూచిగా మారారు అని పేర్కొన్నారు. నేటి సమాజంలో అంబేద్కర్ గారి ఆశయాలను కేవలం విగ్రహాలకే పరిమితం చేయకూడదని, ఆయన ఆశయాలను గుండెల్లో నింపుకోవాలని పిలుపునిచ్చారు. “మనం ఎవరికంటే తక్కువ కాదు అనే ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరిలో ఉండాలి. ఏనుగు వెళ్తుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి, కానీ ఏనుగు తన లక్ష్యం వైపు సాగిపోతుంది. అలాగే మనం కూడా అనవసర విషయాలపై దృష్టి పెట్టకుండా ఆత్మగౌరవంతో ఎదగాలి” అని సూచించారు. మనం నేడు అనుభవిస్తున్న హక్కులు, గౌరవం అంబేద్కర్ పడ్డ కష్టాల సారమని, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా రాబోయే తరాలకు ఆయన నిరంతరం స్ఫూర్తినిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో లిల్లీ పుష్పనాదం, తిర్లంగి ఉపేంద్ర కుమార్, బత్తిన మోహన్, రవి కుమార్, పొట్నూరు రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణ పనులు పరిశీలన సెంట్రల్ టీం సభ్యులు



**సీతానగరం, జనవరి 20 మేజర్ న్యూస్ :** మండలంలోని కోట సీతారాంపురంలో ఆర్‌జిఎస్‌ఏ నిధులతో జరుగుతున్న పంచాయతీ భవన నిర్మాణ పనులను అఖిలేష్ సింగ్ ఆధ్వర్యంలో సెంట్రల్ టీం సభ్యులు మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌జిఎస్‌ఏ నిధులతో నిర్మాణంలో జరుగుతున్న గ్రామపంచాయతీ భవనాల పురోగతి ఏవిధంగా ఉంది నిర్మాణ పనులకు వాడుతున్న మెటీరియల్ను పరిశీలించారు నిర్మాణ పనులు, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని ఆయన అన్నారు ఎప్పుడు లాగా పూర్తి చేస్తారని పంచాయతీ రాజ్ దీని ని అడగగా మార్చి నెల నెలాఖరుకు పూర్తి చేస్తామన్నారు మండలంలో కొత్తగా మంజూరైన ఐదు భవనాలు అందులో సీతారాంపురం భవనం పనులు ప్రారంభయ్యావని మిగతావి కూడా ప్రారంభిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో కేకే కుమార్ వర్మ మండల ఇంజనీరింగ్ అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తమ్మినాయుడు డిగ్రీ కాలేజీ పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమం

**అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టులో పేద విద్యార్థులకు క్రీడా మరియు విజ్ఞాన సంబంధిత సామగ్రి పంపిణీ**



**పాలకొండ, మేజర్ న్యూస్** : శ్రీ తమ్మినాయుడు డిగ్రీ కాలేజీకి చెందిన 2004--2007 బ్యాచ్ డిగ్రీ బి.ఎస్.సి. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం పాలకొండ అన్నవరం సమీపంలోని అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టులో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాలకొండ పంచాయతీ రాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాధా రాణి ముఖ్య అతిథిగా హాజరై, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పేద మరియు అనాథ విద్యార్థులకు వివిధ రకాల క్రీడా సామగ్రి, విజ్ఞాన సంబంధిత అవసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న విద్యార్థులతో కలిసి ఆనందంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తి మరియు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. సామాజిక బాధ్యతను గుర్తించి ముందుకొచ్చిన పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించడానికి సహకరించిన అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటించాలి



**గరుగుబిల్లి జనవరి 20 మేజర్ న్యూస్** : ప్రకృతి వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటించాలని నార్త్ కోస్టల్ రీజినల్ థీమెటిక్ లీడ్ కె ప్రకాష్ అన్నారు. గుమ్మలక్ష్మీపురం, మక్కువ, పాచిపెంట, సాలూరు, బలిజిపేట, వీరఘట్టం మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న రీజనల్ థీమెటిక్ లీడ్ కె ప్రకాష్ మాట్లాడారు.ప్రస్తుత పరిస్థితులలో రైతులకు పెట్టుబడులు పెరిగి, దిగుబడులు తగ్గిపోవడానికి కారణం అవసరం ఉన్నా లేకపోయినా రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడం అధిక ఎరువులు వాడకం వలన భూమిలో సేంద్రీయ కర్బనం శాతం తగ్గిపోయిందన్నారు. నేల నిస్సారంగా తయార యిందని, పంటలలో జీవ వైవిధ్యం తగ్గిపోయిందని, దీనికి కారణం మళ్ళీ పూర్వ వైభవం పూర్వీకులు చేసే సాంప్రదాయ వ్యవసాయ విధానాలు పాటించాలన్నారు. ప్రతి రైతు తమకున్న పూర్తి స్థాయి విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించాలన్నారు.ఇందుకు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు రైతులకు అందుబాటులో దేశీ వరి వంగడాలు ఉత్పత్తిని ప్రతి రైతు పెంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అందరూ రైతులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. నార్త్ కోస్టల్ టెక్నికల్ ఆఫీసర్ జి హేమసుందర్ మాట్లాడుతూ భూమిని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని , ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించి ప్రతి రైతు అధిక దిగుబడులు సాధించి ,ఆర్థిక అభివృద్ధి సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు(డి పియం)యం శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ ఇంటర్నల్ (అంతర్గత) కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు ప్రకృతి వ్యవసాయం లోనూతన సాంకేతిక పద్ధతుల పైన అవగాహన కలిగి ఉండాలని, 365రోజులు భూమిని కప్పి ఉంచే విధానం మరియు లాభాల గురించి తెలుసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా ప్రతి రోజూ ఆదాయం పొందే విధంగా ప్రణాళిక చేసుకుని పంటలు పండించుకోవాలన్నారు. ప్రధాన పంటకు అయిన ఖర్చులు, అంతర పంటలనుంచి ఆదాయం ఎలా పొందే మార్గాలను అన్వేషించి ఆచరించాలని, వర్షాధార భూములలో నిరంతరం పచ్చగా ఉండే విధముగా ఎలా చేయాలనీ ,దేశీ వరి వంగడాలు వలన కలుగు లాభాలు, భూమి నీటి తేమను పట్టివుంచే విధానం, పంట మార్పిడి విధానం లాంటి అంశాలు గూర్చి వివరించారు.రబీ డ్రై షోయింగ్ గూర్చి ప్రధాన పంట మినుము లేదా పెసలు వేసుకుని(ఇతర) అసోసియేట్ పంటలు మరియు బయో డైవర్స్ పంటలు పండించడం వలన భూమిలో సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయని దీని వల్ల జీవ వైవిధ్యం మరియు సారవంతం చెందడంతో పాటు, ఆర్థికాబి వృద్ధి చెందడం జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమంలో డివిఎం టి ప్రవీణ్, ఎన్ఎఫ్ఎలు, ఎంటిఎల్ గణేష్ చంద్ర, మాస్టర్ ట్రైనర్లు, ఐసిఆర్పిలు పాల్గొన్నారు.

# దావోస్‌లో "రావుపల్లి" సమస్యలు సీఎం చంద్రబాబు దృష్టికి

**– సర్పంచ్ మహేష్ సూచనలు మేరకు సీఎం దృష్టికి సమస్యలు – సీఎం దృష్టికి తీసుకు వెళ్లిన ఎన్ ఆర్ ఐ పొడుగు రామారావు**
**– సీఎం చంద్రబాబుకు దేసూరి గెడ్డ సమస్యను తెలిపిన రామారావు – రావుపల్లి సమస్యలు పరిష్కారానికి సీఎం చంద్రబాబు హామీ**





**గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్** : ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీ నిమిత్తం దావోస్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఎన్ఆర్ఐగా స్థిరపడిన పొడుగు రామారావు తన స్వగ్రామం రావుపల్లి గ్రామ పంచా యతీ పరిధిలో గత కొన్నేళ్లుగా అపరిష్కృతముగా ఉన్న సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు రావుపల్లి గ్రామ పంచాయ తీ పరిధిలో పలు సమస్యలు పరిష్కా రానికి నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు తెలియజేశారు. రావుపల్లి గ్రామ సమీపంలోని దేసూరి గెడ్డ వరద ఉధృతికి ప్రతి సంవత్స రం దాదాపు 400 నుంచి 500 ఎకరాలు మేర వరి పంట నీటి ముంపునకు గురికావడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారన్నారు. దేసూరి గెడ్డలో పూడికలు తొలగిం చని కారణంగా వరద ఉధృతి ఎక్కు వైన సమయంలో పంట పొలాలు వరి పంట పొలాలు నీట ముంపు నకు గురై పూర్తిగా వరి పంట పాడవు తోందని సీఎం చంద్రబాబుకు తెలియ జేశారు.దీంతో ఎకరాకు ఐదు నుంచి పది బస్తాలు ధాన్యం కూడా రావడంలేదని దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాక తీవ్ర నష్టాలకు గురవుతున్న విషయమును సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.అదే విధంగా రావుపల్లి గ్రామం నుంచి బలిజిపేట మండలం అబ్బాద గ్రామం వరకు రహదారి నిర్మాణం నిమిత్తం 2018 లో నిధులు మంజూరు అయినప్పటికీ నేటి వరకు పనులు పూర్తి కాలేదని సీఎం దృష్టికి పొడుగు రామా రావు తెలియజేశారు.రావుపల్లి గ్రామం నుంచి కొత్తూరు గ్రామ కు వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురవడంతో వాహన చోదకు లతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బంది లకు గురవుతున్నారని పేర్కొన్నా రు.గ్రామంలో త్రాగునీటి నిమిత్తం ఇంటింటి కొళాయిలు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు దృష్టికి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు మహేష్ సూచనలు మరియు సలహాలు మేరకు తీసుకువెళ్లడం జరిగిందని పొడుగు రామారావు తెలిపారు.రావుపల్లి గ్రామ సమస్యల పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించడం జరిగిందని సమస్యలు పరిష్కరించే దుకు అవసరమైన చర్యలు చేపట్ట నున్నామని తెలియజేయడం జరిగిందని గ్రామానికి చెందిన పొడుగు రామారావు పేర్కొన్నారు.

# తోటపల్లి బ్యారేజీ వద్ద పాత కుడి, ఎడమ కాలువల షట్టర్స్ బాగు చేయించాలి



**పాలకొండ, మేజర్ న్యూస్** : పాలకొండ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి కు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మండల సమితి ప్రతి నిధులతో జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు విజ్ఞాపన పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన తోటపల్లి బ్యారేజ్ వద్ద ఉన్న పాత కుడి ఎడమ కాలువల షెటర్స్ బాగు చేయించాలని మరియు వేసవి దాహార్తి తీర్చటానికి ఆరుతడి పంటలకు పాలకొండ మండలం చివర ఆయకట్టు వరకు నీరు విడుద చేయాలని, పెండింగ్‌లో ఉన్న జంపర్ కోట ప్రాజెక్టు రిజర్వాయర్ పనులు పూర్తి చేయుటకు కావలసిన నిధులను మంజూరు గురుంచి విజ్ఞాపించటం జరిగింది. ఖరీఫ్ సీజన్లో తయారైన ధాన్యం పండగ ముందు నుంచి నూర్పులు చేసినప్పటికీ మిల్లర్స్ కు టార్గెట్స్ లేకపోవడంతో రైతుల కల్లాలలో ధాన్యం నిల్వలు మూలుగుతున్నాయి.

దూరాన ఉన్న మిల్లులకు ధాన్యాన్ని రైతులు తరలించాలని చెప్పడంతో రవాణా చార్జీలు అధికమవడంతో రైతులకు భారంగా ఉందని కావున స్థానిక పాలకొండ మిల్లర్లకు టార్గెట్స్‌తో సంబంధం లేకుండా లేదా టార్గెట్స్‌ను పెంచైన ధాన్యం సేకరణకు అనుమతి మంజూరు చేయవలసిందిగా విజ్ఞాపించడం జరిగింది.

ఇదే సందర్భంలో వెలగవాడ పంచాయతీలో గల మల్లిగెడ్డ ఆనకట్ట పరిధిలో సుమారు 600 ఎకరాలుకు సాగునీరు రెండు పంట లకు అందేదని రాతి కట్టు దెబ్బతినడంతో అందవలసిన సాగునీరు అందక ఆయకట్టు రైతులు ఇబ్బంది పాలు కావాల్సి వస్తుందని ఆయకట్టు సంఘం అధ్యక్షులు సీమల కాంతారావు,అల్లు కోటేశ్వరరావు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. పాలకొండ మండలం ఎల్ఎల్ పురం గ్రామానికి చెందిన రైతులు నిన్న సాయంత్రం సీతంపేట మండలం చిన్నబగ్గ లో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యాన్ని స్థానిక ఆర్ఎస్ కే ద్వారా పంపించగా మిల్లరు రైతులను రప్పించి అదనంగా ధాన్యం ఎనిమిది కేజీలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుండంతో ఆ గ్రామానికి చెందిన రైతులు కలెక్టర్ గారి దృష్టికి తేవడం జరిగింది.

దీనిపై జెసి గారు సీతంపేట ఎమ్మార్వో గారికి ఫోన్ చేసి మాట్లాడి సమస్యను పరిష్కరించాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వావిలపల్లి రమణ, ద్వారపూడి అప్పలనాయుడు, పిట్ట రమణ, ఎల్ ఎల్ పురం గ్రామ సర్పంచ్ ప్రతినిధి ద్వారపూడి కుమార్,లావేటి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ప్రజలు ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు

**– వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీసు సేవలు ఇప్పుడు మీ చేతిలోనే – ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన**






**గరుగుబిల్లి, జనవరి 20, మేజర్ న్యూస్** : ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలన్న లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విభా గంలో మరో ముందడుగు వేసింది... మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వేదికగా పోలీసు శాఖకు సంబంధించిన కీలక సేవలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.ప్రజలు ఇకపై పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం తీసుకు వచ్చిన వాట్సాప్ యాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలు ఇప్పుడు మీ చేతిలోనే...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంక్రాంతి నుండి అన్ని ప్రభుత్వ శాఖల సేవలను డిజిటల్ రూపంలో ప్రజలకు అందించాలన్న దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపడుతున్నారు.ఇప్పటికే కొన్ని శాఖలకు సంబంధించిన సేవలు మన మిత్ర ద్వారా అందుతుండగా తాజాగా పోలీసు శాఖ సేవలు కూడా ఈవేదికలో చేరాయి. దీంతో పోలీస్ స్టేషన్ లు, కార్యాల యాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందనున్నాయి. అయితే పోలీస్ శాఖకు సంబంధించి అవసర మైన సేవల కోసం మొబైల్‌లో 9552300009 నెంబర్‌ను సేవ్ చేసుకోవలసి ఉంది. ఈనెంబర్ ద్వారా వాట్సాప్‌లో పోలీసు శాఖకు సంబంధించిన సేవలన్నీ తెలుసు కోవచ్చు. ఈచలానా చెల్లింపులు ఎఫ్ఐఆర్ కాపీలు, కేసు స్టేటస్, దర్యాప్తు వివరాల తో పాటు పోలీసు సేవలను ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా ప్రభుత్వం వాట్సాప్ యాప్ గవర్నమెంట్ ద్వారా అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫక్రుద్దీన్ వెల్లడించారు.ఈమేరకు ఈసేవలను పొందడం కోసం మొబైల్ లో నెంబర్ ను సేవ్ చేసి వాట్సాప్ లో మెసేజ్ పంపాలన్నారు. అనంతరం భాషను ఎంచుకుని పోలీసు శాఖ సేవలు విభాగంలోకి వెళ్లాలన్నారు. అక్కడ ఎఫ్ఐఆర్ ఎఫ్ఐఆర్ స్థితి ఈచలాన్ అనే ఆప్షన్‌లో కనిపిస్తాయన్నారు. వాహనం యొక్క రిజిస్ట్రే షన్ నెంబర్ ను నమోదు చేస్తే పెండింగ్‌లో ఉన్న చలానా వివరాలు తక్షణమే లభిస్తాయన్నారు. చలానాలను ఆన్‌లైన్‌లో చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉందని ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ తెలిపారు. ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీలతోపాటు ప్రధాన రహదారుల జంక్షన్‌లో ప్రజలకు,వాహన చోదకులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్ఐ షేక్ ఫక్రుద్దీన్ వెల్లడించారు.

# పోలీసుల అప్రమత్తతతో యువతి క్షేమం

## • నమ్మకానికి నిలువెత్తు ఉదాహరణ: పెందుర్తి పోలీసుల సేవ
## • ఫిర్యాదు అందగానే చర్యలు.. యువతి ఆచూకీ గుర్తింపు

**పెందుర్తి, జనవరి 20, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కనిపించకుండా పోయిన ఓ యువతిని పోలీసులు అప్రమత్తతతో గుర్తించి, క్షేమంగా ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించి మానవీయతను చాటుకున్నారు. యువతి కనిపించుట లేదని కుటుంబ సభ్యులు పెందుర్తి పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేయడంతో సీఐ సతీష్ ఆదేశాలతో పోలీసులు ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టారు.విస్తృత గాలింపు, వేగవంతమైన చర్యలుఫిర్యాదు అందిన వెంటనే పెందుర్తి పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు.సాంకేతిక సమాచారం, స్థానికుల సహకారం ద్వారా యువతి ఆచూకీని త్వరితగతిన గుర్తించి, ఆమెను భద్రంగా అదుపులోకి తీసుకున్నారు. కుటుంబానికి క్షేమంగా అప్పగింపుయువతిని అన్ని విధాలుగా క్షేమంగా ఉంచి, అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్?కు పిలిపించి వారి సమక్షంలో అప్పగించారు. కుమార్తెను సురక్షితంగా తిరిగి పొందిన కుటుంబ సభ్యులు పెందుర్తి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.దీనితో సిబ్బందికి సీపీ అభినందించారు.ఈ ఘటనపై స్పందించిన నగర పోలీస్



కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి పెందుర్తి పోలీస్ సిబ్బంది తక్షణ స్పందనను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ప్రజల భద్రత, సమస్యల పరిష్కారంలో ఇలాంటి నిబద్ధతే పోలీస్ వ్యవస్థ బలమని ఆయన పేర్కొన్నారు.ప్రజల్లో విశ్వాసం పెందుర్తి పోలీసుల ఈ మానవీయ చర్యతో ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై మరింత విశ్వాసం పెరిగిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సెల్లార్ లలో వ్యాపారాలు తొలగించుకోవాలి

## – పార్కింగ్ స్థలాలను దుర్వినియోగం చేయరాదు
## – నియంత్రణ చర్యల దిశగా జీవీఎంసీ, పోలీసు సంయుక్తంగా ఆపరేషన్ – జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల వాణిజ్య సముదాయాలు ,మల్టీప్లెక్స్ లు, షాపింగ్ మాల్స్ ల సెల్లార్ ఫ్లోర్లు కేవలం ప్రజా వాహనాల పార్కింగ్ సదుపాయం కోసమే జీవీఎంసీ అనుమతులను మంజూరు చేసిందని, పార్కింగ్ కోసం కాకుండా చట్ట విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు స్వయంగా వెంటనే తొలగించుకొని ప్రజల సౌకర్యార్థం పార్కింగ్ ల కోసం సెల్లార్ ఫ్లోర్లు వెంటనే ఖాళీ చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా వాణిజ్య భవనాల యజమానులకు,వ్యాపారస్తులకు తెలియజేశారు. నగరంలో గల వాణిజ్య సముదాయాలు



,మల్టీప్లెక్స్ లు,షాపింగ్ మాల్స్ తదితర వాణిజ్యపరమైన భవనాలలో సెల్లార ఫ్లోర్లకు కేవలం ప్రజల వాహనాల పార్కింగ్ సదుపాయం కోసమే మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అనుమతులను మంజూరు చేయడం జరిగినదని కమిషనర్ తెలిపారు. అలా కాకుండా అనుమతి పొందిన సెల్లార్ల పార్కింగ్ స్థలాల్లో అనధికార వ్యాపారాలు, కార్యకలాపాలు వ్యాపారస్తులు నిర్వహిస్తూ, ఆయా పార్కింగ్ స్థలాలను దుర్వినియోగం చేస్తూ, భవన నియమావళిని ఉల్లంఘిస్తున్నారని , ప్రజల వాహనాల పార్కింగ్ లకు ఇబ్బందులు కలిగిస్తున్నారని జీవీఎంసీ కి అధికంగా ప్రజా ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నగరంలో రోజురోజుకు వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ నకు అంతరాయాలు ఏర్పడుతున్నాయని, అందుకు ప్రత్యేక కారణం వాణిజ్యపరమైన భవనాల సెల్లార్లలో పార్కింగ్ సౌకర్యాన్ని ఉల్లంఘిస్తూ చాలామంది వ్యాపారాలు నిర్వహిస్తూ ఆ ప్రదేశాలను దుర్వినియోగం చేస్తున్నారని ,తద్వారా ప్రజల వాహనాలు రోడ్లపై ,ఫుట్పాతులపై , అంతర్గత రోడ్లలో పార్కింగ్ చేసుకుంటూ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

# గాంధీజి పేరు తొలగింపు అనైతిక చర్య

## –గాంధీజి ఆలోచనలు మోడీకి నచ్చవు అందుకే పేరు మార్పు – గిడుగు రుద్రరాజు

**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** దేశంలో రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రలో భాగంగానే ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించారని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ పీసీసీ అధ్యక్షులు, వర్కింగ్ కమిటీ మెంబర్ గిడుగు రుద్రరాజు అన్నారు.మంగళవారం డీసీసీ కార్యాలయంలో డి సి సి అధ్యక్షులు హాసిని వర్మ ఆధ్వర్యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనా విధానాన్ని బీజేపీ అమలు చేస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం మహాత్మాగాంధీ పేరుతో కాంగ్రెస్? పార్టీ చట్టంచేసి అమలు చేస్తే దానిని మార్చేశారని మండిపడ్డారు. పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించి, దానిని 'జీ రామ్? జీ'గా మార్చడం వెనుక ఉన్న రాజకీయ కుట్రను ప్రజలకు వివరించడమే కాకుండా, రాష్ట్రాలపై కేంద్రం మోపుతున్న అదనపు ఆర్థిక భారంపై అవగాహన కల్పించాలని అధిష్ఠానం నిర్ణయించిందనీ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. గాంధీజీ అంటే మోడీ కి నచ్చదని గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు రెండు మోడీకి నచ్చవని మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా ఈ పథకాన్ని బలహీన పరిచే కుట్రను చేస్తుందని తెలిపారు.100రోజుల పని ఇప్పుడు75రోజులకు తగ్గిపోయిందన్నారు. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం భరించాలని కండిషన్? పెట్టిందని, దీనిని బట్టి చూస్తే కేంద్రంపై భారం తగ్గించుకున్నట్లేనని అన్నారు. పనులు కూడా గ్రామానికి అనుకూలంగా కాకుండా కేంద్రం చెప్పిన పనులే చేయాల్సి ఉంటుంద న్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర కాంగ్రెస్?పార్టీ ఉన్నంత వరకు జరగని పని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, పేదల పని హక్కును హరిస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం ద్వారా పేదల జీవనాధారంపై దాడి




చేస్తుందని విమర్శించారు.సోనియా గాంధీ నేతృత్వంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గ్రామీణ ప్రజలకు పని హక్కు కల్పించిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని, తద్వారా బడా పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూర్చాలని కేంద్రం చూస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలో మరియు ఆంధ్ర రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ నాయకత్వంలో ఉద్యమిస్తాం అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హాసిని వర్మ తో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు,విశాఖ జిల్లా నియోజక వర్గ ఇంచార్జీలు కేవీ సూర్యనారాయణ,ప్రియాంక దండి,సవరవిల్లీ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు గాదం మహేష్ ,జాగత శ్రీను,విజయనగర్ డీసీసీ అధ్యక్షుడు విద్యాసాగర్,అనకాపల్లి డీసీసీ అధ్యక్షుడు బొడ్డు శ్రీను,శ్రీకాకుళం డీసీసీ అధ్యక్షుడు అన్నాజి రావు ,రాష్ట్ర , రజియా బేగం, ప్రధాన కార్యదర్శులు ఆనందకుమార్ ,రాజేష్, ఆర్గనైసింగ్ సెక్రటరీ గౌతం, సీనియర్ నాయకులు వజ్జిపర్తి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, మహిళ ప్రెసిడెంట్ గాయత్రి, కస్తూరి వెంకటరావు, సోడ సుధాకర్, తెడ్డు రామదాసు, జగన్ మురారి,కనకరావు,అప్పారావు,పదాల వెంకట రమణ సేవాదళ్ నాయకులు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీజి పేరు తొలగింపు అనైతిక చర్య

## మాజీ పీసీసీ అధ్యక్షులు మరియు వర్కింగ్ కమిటీ మెంబర్ గిడుగు రుద్రరాజు



**జగదాంబ, జనవరి 20, మేజర్‌న్యూస్:** దేశంలో రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రలో భాగంగానే ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించారని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ పీసీసీ అధ్యక్షులు మరియు వర్కింగ్ కమిటీ (సి డబ్ల్యూ సి) మెంబర్ గిడుగు రుద్రరాజు అన్నారు. మంగళవారం డీసీసీ కార్యాలయంలో డి సి సి అధ్యక్షులు హాసిని వర్మ ఆధ్వర్యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనా విధానాన్ని బీజేపీ అమలు చేస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం మహాత్మాగాంధీ పేరుతో కాంగ్రెస్? పార్టీ చట్టంచేసి అమలు చేస్తే దానిని మార్చేశారని మండిపడ్డారు. పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించి, దానిని 'జీ రామ్ జీ'గా మార్చడం వెనుక ఉన్న రాజకీయ కుట్రను ప్రజలకు వివరించడమే కాకుండా, రాష్ట్రాలపై కేంద్రం మోపుతున్న అదనపు ఆర్థిక భారంపై అవగాహన కల్పించాలని అధిష్ఠానం నిర్ణయించిందనీ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. గాంధీజీ అంటే మోడీ కి నచ్చదని గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు రెండు మోడీకి నచ్చవని మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా ఈ పథకాన్ని బలహీన పరిచే కుట్రను చేస్తుందని



తెలిపారు.100రోజుల పని ఇప్పుడు 75రోజులకు తగ్గిపోయిందన్నారు. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం భరించాలని కండిషన్? పెట్టిందని, దీనిని బట్టి చూస్తే కేంద్రంపై భారం తగ్గించుకున్నట్లేనని అన్నారు. పనులు కూడా గ్రామానికి అనుకూలంగా కాకుండా కేంద్రం చెప్పిన పనులే చేయాల్సి ఉంటుంద న్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర కాంగ్రెస్?పార్టీ ఉన్నంత వరకు జరగని పని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, పేదల పని హక్కును హరిస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం ద్వారా పేదల జీవనాధారంపై దాడి చేస్తుందని విమర్శించారు.సోనియా గాంధీ నేతృత్వంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గ్రామీణ ప్రజలకు పని హక్కు కల్పించిన ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని, తద్వారా బడా పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూర్చాలని కేంద్రం చూస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలో మరియు ఆంధ్ర రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ నాయకత్వంలో ఉద్యమిస్తాం అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హాసిని వర్మ తో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు,విశాఖ జిల్లా నియోజక వర్గ ఇంచార్జీలు కేవీ సూర్యనారాయణ,ప్రియాంక దండి,సవరవిల్లీ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు గాదం మహేష్ , రాష్ట్ర స్పోర్ట్ సెల్ చైర్మన్ కమలాకర్, రజియా బేగం, అబీద, ప్రధాన కార్యదర్శులు ఆనందకుమార్ ,రాజేష్, ఆర్గనైసింగ్ సెక్రటరీ గౌతం, సీనియర్ నాయకులు వజ్జిపర్తి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, మహిళ ప్రెసిడెంట్ గాయత్రి, కస్తూరి వెంకటరావు, సోడ సుధాకర్, తెడ్డు రామదాసు, జగన్ మురారి,కనకరావు,అప్పారావు, సేవాదళ్ నాయకులు, పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల భద్రతే లక్ష్యం..

- విశాఖ నగర విద్యార్థినులకు ఆత్మరక్షణ శిక్షణ
- ధైర్యం,ఆత్మవిశ్వాసం నింపుతున్న నగర పోలీసులు
- సీపీ పై విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రసంశలు





**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ నగరంలోని పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న బాలికల భద్రతకు మరింత భరోసా కల్పించే దిశగా నగర పోలీసులు కీలక అడుగు వేసింది. నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో బాలికల కోసం ప్రత్యేక ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన మార్షల్ ఆర్ట్స్ (తైక్వాండో) ఉపాధ్యాయుల సమక్షంలో బాలికలకు ప్రాయోగిక శిక్షణ అందిస్తున్నారు. ఆకస్మిక ఆపద సమయంలో ఎలా స్పందించాలి, ప్రత్యర్థి దాడులను ఎలా తప్పించుకోవాలి, తమను తాము ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై నిపుణుల ద్వారా ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తున్నారు. ఆత్మవిశ్వాసమే అసలైన ఆయుధం శారీరక శిక్షణతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందించేలా అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు. భయపడకుండా ధైర్యంగా పరిస్థితిని ఎదుర్కొనే విధానం, అవసరమైతే సహాయం ఎలా కోరాలి అనే అంశాలను బాలికలకు వివరించారు. భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి బాలికల్లో ఆత్మవిశ్వాసం, భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నగర వ్యాప్తంగా కొనసాగిస్తున్నారు. విద్యార్థినులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వీయ రక్షణలో నైపుణ్యం సాధించాలని పోలీసులు సూచించారు. తల్లిదండ్రులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ, బాలికల భవిష్యత్తుకు ఇది ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడుతున్నారు.




## బీజేపీ జాతీయ నూతన అధ్యక్షుడు రాక తో
# విశాఖలో సంబరాలు

- అటల్ విగ్రహం వద్ద ఘనంగా అభినందన కార్యక్రమం
- అధ్యక్షుడు నితిన్ నబీన్ కు పార్టీ నేతలు హర్షం
- సామాన్య కార్యకర్త నుంచే జాతీయ నాయకత్వంలో

– జిల్లా అధ్యక్షుడు పరశు రామ రాజు



**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నితిన్ నబీన్ సిన్హా శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం మంగళవారం సాయంత్రం నగర బీచ్ రోడ్?లోఅటల్ బిహారి వాజపేయి విగ్రహం వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎన్. పరశు రామ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పరశు రామ రాజు మాట్లాడుతూ, శ్రీ నితిన్ నబీన్ సిన్హా ఒక సామాన్య కార్యకర్తగా పార్టీ రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి బీహార్ రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడిగా, అనంతరం నితీష్ కుమార్ మంత్రివర్గంలో బీహార్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు. ఒక సాధారణ కార్యకర్త జాతీయ స్థాయిలో అత్యున్నత పదవికి ఎన్నిక కావడం భారతీయ జనతా పార్టీ ప్రత్యేకత అని, ఇలాంటి అవకాశాలు మరే రాజకీయ పార్టీలో కనిపించవని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలకు బలం బీజేపీ కార్యకర్తల కష్టాన్ని గుర్తించి నాయకత్వ బాధ్యతలు అప్పగించే సంస్కృతి ఈ పార్టీకి ఉన్నదని, నితిన్ నబీన్ సిన్హా గారి ఎన్నిక పార్టీ సిద్ధాంతాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. ప్రముఖుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి శ్రీ ఎం. నాగేంద్ర, పార్వతీపురం జిల్లా ఇంచార్జి శ్రీ ఎస్.వి.ఎస్. ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, దాడి పురుషోత్తం రమేష్, పొలిమేర శ్రీనివాస రావు, జె. దామోదర్ యాదవ్, బీజేపీ ఎస్?టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్.ఎల్.ఎన్. మురళీమోహన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అత్తిలి శంకర రావు, తలాడ గిరిజ, కె. విజయబాబు, జిల్లా కార్యదర్శి కారాల మహేష్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాదెళ్ల జ్యోతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఇప్పిలి భాను మూర్తి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ సిన్హా గారి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# సూపర్ సిక్స్ హామీలు డుమ్మా కొట్టారు..

- అమలుకు డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ మహిళా, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిరసన

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు ఆదేశాల మేరకు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యనిర్వాహక అధ్యక్షులు ద్రోణంరాజు శ్రీ వత్సవ ఆధ్వర్యంలో "సూపర్ సిక్స్" హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ గురుద్వారా జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై నిలబడి నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ముందు అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని, అదనంగా "సూపర్ సిక్స్ -- సూపర్ సెవెన్" పేరుతో మహిళలకు ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, 45 సంవత్సరాలు దాటిన మహిళలకు పెన్షన్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు ఆ పథకాల గురించి ప్రశ్నిస్తే ప్రభుత్వమే ఎదురు దాడులు చేస్తోందని, మహిళలు,యువతపై తీవ్ర అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు.




ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఎన్నికల తర్వాత ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, పైగా "ఎల్లో మీడియా" ద్వారా సంక్షేమ పథకాలపై తప్పుడు వార్తలు రాయిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన మూడు లక్షల కోట్ల అప్పులపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార విభాగం అధ్యక్షులు పెర్ల విజయ్ చంద్ర, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, అనుబంధ విభాగాల అధ్యక్షులు అంబటి శైలేష్, శ్రీదేవి వర్మ పెనుమత్స, మార్కొండేయులు, నీలి రవి, బాణాల తరుణ్, బెండాళం పద్మావతి, మళ్ళ ధనలత, రీసు అనురాధ, కంచర్ల శ్రీదేవి (శిరీష), సాలది భాను, గరికిన వెంకటేష్, జియ్యని వెంకట సత్య, చెరుకూరి రజిని, మజ్జి జ్యోతి, బంగారమ్మ, లక్ష్మణ్, నమ్మి లక్ష్మణ్, విజయ భాస్కర్, నికిల్, ధమయమతి, రాజేశ్వరి, బద్రి, సత్యవతి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు నిరంతరం కృషి చేయాలి
### - జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య

**విశాఖపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్యం మెరుగుకు నిరంతరం కృషి చేయాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య జివిఎంసి ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రవి కుమార్, బయాలజిస్ట్ సాంబమూర్తి లతోపాటు అన్ని జోన్ల సహాయ వైద్యాధికారులు పాల్గొనగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ శానిటరీ కార్యదర్శులతో ప్రజా ఆరోగ్య విభాగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు నిరంతరం ప్రజా ఆరోగ్యపు అధికారులు పారిశుద్ధ్య కార్మికులు కృషి చేయాలన్నారు. రానున్న స్వచ్ఛ సర్వేక్షణకు ఇప్పటినుండే అన్ని పారామీటర్లతో సిద్ధం కావాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పారిశుద్ధ్య కార్మికులు, క్లాప్ వాహనాల హాజరను తప్పనిసరిగా పరిశీలించడంతోపాటు వ్యర్థాల సేకరణ, తరలింపు నిత్యం పర్యవేక్షించాలన్నారు. కొన్ని వార్డులలో పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ కార్యదర్శుల హాజరు తక్కువగా ఉంటుందని ఇదే కొనసాగితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వార్డు శానిటరీ కార్యదర్శులు తమ సచివాలయాల పరిధిలో వ్యర్థాలు పడే ప్రదేశాలను గుర్తించి ఇకపై వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ వాహనాలు ప్రతిరోజు మూడు ట్రిప్పులు వేయాలని ఈ వారంలో చాలా సచివాలయాల పరిధిలో క్లాప్ వాహనాలు మూడు ట్రిప్పులు వేయడం లేదని అందుకు గల కారణాలను ఆయా కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పత్రికలలో, పురమిత్ర, పిజెఆరచవతీతీచస్ లలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పీజేఆరచవతీతీచస్ లో రెండోసారి అదే సమస్య ఉత్పన్నం అయితే ఆయా సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానం



**మునగపాక, జనవరి 21, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట పంచాయతీ లో శ్రీ సీతా రామచంద్ర స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు, క్రికెట్ టోర్నమెంట్, అంగరంగ వైభావంగా నిర్వహించారు, మొదటి క్రికెట్ టోర్నమెంట్లో కొణతాల కిరణ్ టీమ్ కి మూలపేట జనసేన పార్టీ అధ్యక్షులు కాండ్రేగుల గాంధీ చేతుల మీదుగా బహుమతి అందజేశారు రెండో క్రికెట్ టోర్నమెంట్ కి వానపల్లి శ్రీను టీమ్ కి మొదటి బహుమతి అనకాపల్లి ఆవకాలవ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు,ఆడారి జనార్ధన్ రావు, జెకె బ్రదర్స్ చేతుల మీదుగా అందజేశారు మూడో క్రికెట్ టోర్నమెంట్ కి ఆడారి భాస్కర్ రావు టీం కి మొదటి బహుమతి సర్పంచ్ బి శెట్టి గంగ అప్పలనాయుడు చేతుల మీదగా పంపిణీ చేశారు.

# చిక్కాల రామారావును శాలువాతో సన్మానించిన బొడ్డు హరిబాబు



**పాయకరావుపేట, జనవరి 20, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గం వైసిపి క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా నియమితులైన బొడ్డు హరి బాబు వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోడా కోటేశ్వరరావు,మోసా శ్రీను మైలపల్లి శివాజీ,గోసల కాశీరావు,సూరడా గోపి దైలాపల్లి బాబూజీ,కోడా గాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి..

## ఎడుగురు అరెస్ట్



**నక్కపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్:** మండలంలోని చందనాడ గ్రామ శివార్లలో పోలీసులు పేకాట శిబిరంపై మంగళవారం దాడి చేశారు. ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నక్కపల్లి ఎన్వైచచవతీతీచవో మురళి పర్యవేక్షణలో ఎసచవతీతీచ మల్లేశ్వరరావు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.30,200, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు.

# ఆత్మార్పణ దినోత్సవం రాష్ట్ర పండుగ కాగితాలకే పరిమితం



**రావికమతం, జనవరి 20, మేజర్‌న్యూస్:** వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం రాష్ట్ర పండుగ నిర్వహించాలన్న ప్రభుత్వ జీవో కాగితాలకే పరిమితమైంది. ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకా పరమేశ్వరి అగ్ని ప్రవేశం చేసిన మాఘ శుద్ధ తిథినాడు ప్రతి ఏడాది రాష్ట్ర పండుగ నిర్వహించాలని 2025 జనవరి 27న రాష్ట్ర ప్రభుత్వం 181 నెంబర్ జీవో విడుదల చేసింది.. దీని ప్రకారం ఎండోమెంట్ శాఖతోపాటు ఇతర ప్రభుత్వ శాఖలు కన్యకా పరమేశ్వరి ఆలయం ఉన్న గ్రామాలలో ఆయా ఆలయ కమిటీలతో చర్చించి అధికారికంగా ఈ పండుగ నిర్వహించాల్సి ఉంది. అయితే రావికమతం లో కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం ఆత్మార్పణ దినోత్సవం ఆలయ కమిటీ మాత్రమే నిర్వహించింది రావికమతం రోలుగుంట మండలాలకు కలుపుతూ కొత్తకోట కేంద్రంగా ఎండోమెంట్ శాఖ ఉన్నప్పటికీ ఈ అధికారులు కన్యకా పరమేశ్వరి ఆలయం వైపు కన్నెత్తి చూడలేదు.

# రీ సర్వేను ప్రజలంతా సహకరించాలి

## – రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ జి. సత్యవతి



**దేవరాపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రజలంతా సహకరించాలని రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ జి.సత్యవతి కోరారు. మండలంలోని రైవాడ పంచాయతీ శివారు శంభువానిపాలెం రెవెన్యూ, ముసిడిపల్లి గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వేను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రీ సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో రైతులందరూ పాల్గొని వారి వివరాలను సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఎవరైనా భూములు కొనుక్కున్న, మార్పులు చేర్పులు చేద్దామనుకున్న భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. కొత్త పాస్ పుస్తకాల కొరకు రీ సర్వే కి వచ్చేటప్పుడు పాస్పోర్ట్ సైజు ఫోటోలు రెండు, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ బుక్ జిరాక్స్ లేదా వన్ బి జిరాక్స్, బ్యాంకు బుక్ జిరాక్స్ తీసుకొని వచ్చి సర్వే చేస్తున్న ప్రాంతాల్లో రెవిన్యూ సిబ్బందికి అందజేయాలన్నారు. ఆమె వెంట మండల సర్వేయర్ జగదీష్, సచివాలయం సర్వేయర్లు ప్రవీణ్, చాందిని, మురళి, కాసు నాయుడు, కేశవ్ నవీన్, వీఆర్వోలు రమణమ్మ తదితరులు ఉన్నారు.

# పాఠం చెబుతూ గుండెపోటుతో కుప్పకూలి ఉపాధ్యాయుడు మృతి



**రావికమతం, జనవరి 20, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు పాఠం చెబుతూ గుండెపోటుతో కుప్పకూలి ఉపాధ్యాయుడు మృతి చెందారు . మండలంలో కొత్తకోట జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోషల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పూడిమాణీలు మంగళవారం పాఠం చెబుతూ కుప్పకూలిపోయారు. సహచర ఉపాధ్యాయులు హుటాహుటిన స్థానిక పిహెచ్సి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. మాణీలు భార్య రెండు సంవత్సరముల క్రితం మరణించింది. కుమారుడు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. కళ్ళముందే కుప్పకూలి మరణించిన ఉపాధ్యాయుడును తలుచుకొని విద్యార్థులు చలించిపోయారు. సహచర ఉపాధ్యాయులు కళ్ళనీళ్ళ పర్యంతమయ్యారు.

# తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్ గుండెపోటుతో మృతి



**నర్సీపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ప్రాంతానికి చెందిన తాసిల్దార్ ఎస్ ఎల్ వి పసాద్ గుండెపోటుతో అకాస్మికంగా మృతి చెందారు. ప్రసాద్ గత ఎన్నో సంవత్సరాలుగా నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయంలో పనిచేశారు. పదోన్నతి పై అల్లూరు జిల్లా కొయ్యూరు మండలం తాసిల్దారిగా పనిచేస్తు న్నారు. విధి నిర్వహణలో ఆకస్మికంగా గుండెపోటు రావడంతో సహచరులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అని సహ ఉద్యోగులు తెలిపారు. మంచి వ్యక్తిగా పేరుపొందిన ప్రసాద్ మృతిపై రెవెన్యూ అధికారులు స్నేహితులు బంధువులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

## నర్సీపట్నం ముఖ్య ప్రాంతాల్లో

# డ్రగ్స్ వద్దు బ్రో ఫ్లెక్సీలు ఏర్పాటు




**నర్సీపట్నం, జనవరి 20, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు నర్సీపట్నం పట్టణంలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే ఉద్దేశంతో నర్సీపట్నం టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ -- డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో అవగాహన ఫ్లెక్స్?లు ఏర్పాటు చేశామని నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కెపూర్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి సీఎంఆర్ జ్యువలరీ సామాజిక బాధ్యతగా సహకారం అందించారు అని తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని నర్సీపట్నం టౌన్ పోలీసులు ప్రజలను కోరారు.

# "మన మిత్ర" యాప్ ను సద్వినియోగం చేసుకోండి

## – డీఐఈఓ మద్దిలి వినోద్ బాబు



**అనకాపల్లి, జనవరి 20, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు - 2026 సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నిర్వహించబడునని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి(డీఐఈఓ) మద్దిలి వినోద్ బాబు తెలిపారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు జనవరి 24వ తేదీ నుంచి సంబంధిత కళాశాలలలో అందుబాటులో ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సౌలభ్యం కోసం "మనమిత్ర" వాట్సాప్ సేవను ప్రవేశపెట్టిందని, విద్యార్థులు 9552300009 నెంబర్?కు "హాయ్" అని మెసేజ్ పంపడం ద్వారా హాల్ టికెట్?ను పొందవచ్చునన్నారు. ఈ యాప్ సేవను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలపై ఏవైనా సందేహాలు ఉంటే, విద్యార్థులు జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు 83099 18638, 08924 220224 ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సమాచారాలను అందించేందుకు కంట్రోల్ రూమ్ నిరంతరం పనిచేస్తుందని డీఐఈఓ మద్దిలి వినోద్ బాబు పేర్కొన్నారు.